ప్రజాశక్తి
మంగళవారం 25 నవంబర్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

అమరావతి జిల్లాపై డోలాయనం!

- ఎటూ తేల్చుకోలేకపోతున్న ప్రభుత్వం
- సిఆర్‌డిఎతోనే రాజధాని ప్రాంతం కొనసాగింపు?

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాల పునర్విభజనపై ఏర్పాటైన మంత్రుల కమిటీ అమరావతి జిల్లా ఏర్పాటుపై ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోలేదు. జిల్లాలు, మండలాలు, గ్రామాల పునర్విభజనపై రాష్ట్ర ప్రభుత్వం ఐదు నెలల కిందట ఏడుగురు మంత్రులు, ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీతో సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు వెలగపూడి సచివాలయంలో భేటి అయ్యారు. ఇప్పటికే కమిటీ పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించి మదనపల్లి, మార్కాపురం జిల్లాల ఏర్పాటుపైనే చర్చించింది. ఏజెన్సీ ప్రాంతంలో రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదననూ తోసిపుచ్చింది. అంతేగాకుండా రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక అథారిటీని ఏర్పాటుకు కమిటీలో నిర్ణయం తీసుకున్నారు. అయితే అమరావతి ప్రాంతం అంతా సిఆర్‌డిఎ కొనసాగుతున్నందున ఈ ప్రాంతంలో కొత్త జిల్లా ఏర్పాటుపై మరింత అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం అమరావతి జిల్లా ఏర్పాటు అంశాన్ని పక్కన పెట్టారని తెలుస్తోంది.

రాజధాని అమరావతిగా ఉన్నా పాలనాపరమైన కార్యకలాపాలు ఇప్పటికి విజయవాడ, గుంటూరు నుంచి కొనసాగుతున్నాయి. రాజధాని ప్రాంతం అంతా గుంటూరు జిల్లా పరిధిలో ఉంది. సచివాలయం వెలగపూడిలో ఉన్నా క్షేత్రస్థాయిలో పాలనపరమైన నిర్ణయాలన్నీ గుంటూరు నుంచే నిర్వహించాల్సి వస్తోంది. రాజధానిలో వివిపిల పర్యటనలు గుంటూరు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలోనే, శాంతిభద్రతలన్నీ ఎస్‌పి పర్యవేక్షణలోనే కొనసాగుతున్నాయి. రాజధానికి ప్రత్యేక జిల్లా కేంద్రం లేకపోవడం

వల్ల అమరావతికి పాలనపరమైన ప్రాముఖ్యత ఇంకా రాలేదు. దీంతో రాజధాని ప్రాంతం మొత్తాన్ని ఒక జిల్లాగా మార్చాలనే ఆలోచన చేసినా పాలనపరంగా ఇప్పటికిప్పుడు అవసరం లేదని, కొంతకాలం తర్వాత నిర్ణయం తీసుకోవచ్చునని ఉన్నతాధికారులు సూచించినట్లు తెలిసింది. పల్నాడు జిల్లాలోని పెదకూరపాడు, గుంటూరు జిల్లాలోని తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాలతో పాటు ఎన్‌టిఆర్ జిల్లాల పరిధిలోని నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు నియోజకవర్గాలను కలిపి అమరావతి జిల్లాగా మార్చాలనే ఆలోచన చేసినా ఇందువల్ల సిఆర్‌డిఎ ప్రాధాన్యత తగ్గే అవకాశం ఉందన్న భావన కొంతమంది వ్యక్తం చేశారని చెబుతున్నారు.

రాష్ట్ర విభజన తరువాత తొలిసారిగా వైసిపి ప్రభుత్వం 2022 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న 17 నియోజకవర్గాల్లో నరసరావుపేట లోక్‌సభ పరిధి నియోజకవర్గం పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలను కలిపి పల్నాడు జిల్లాగా ఏర్పాటు చేశారు. గుంటూరు లోక్‌సభ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలను కలిపి గుంటూరు జిల్లాగా కొనసాగించారు. బాపట్ల లోక్‌సభ పరిధిలో ఉన్న వేమూరు, రేపల్లే, బాపట్ల నియోజకవర్గాలను బాపట్ల జిల్లాలో కలిపారు. అయితే బాపట్ల పార్లమెంటు పరిధిలో ఉన్న సంతనూతలపాడు నియోజకవర్గం ఒంగోలుకు దగ్గరగా ఉండటం, బాపట్ల జిల్లా కేంద్రానికి బాగా దూరంగా ఉండటంతో అప్పట్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసిపి నాయకుల విజ్ఞప్తి మేరకు అప్పటి ప్రభుత్వం ఈ నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కొనసాగించింది. కోస్తా ప్రాంతంలో కొత్తగా ఏర్పాటైన కొత్త జిల్లాల్లో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా బాపట్ల జిల్లాలో మాత్రం ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండటం గమనార్హం. అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లాలో వద్దని ప్రకాశం జిల్లాలో కొనసాగించాలని ఇటీవల మంత్రుల కమిటీకి వినతులు అందాయి. తెనాలికి, గుంటూరుకు దగ్గరగా ఉన్న వేమూరు మండలం బాపట్లలో కలపడాన్ని ఆ ప్రాంత వాసులు వ్యతిరేకించినా గత ప్రభుత్వం ఇందుకు మినహాయి ఇవ్వలేదు. మరోవైపు పల్నాడు జిల్లా కేంద్రంగా పిడుగురాళ్ల వుండాలని ఉద్యమాలు జరిగినా నరసరావుపేటనే జిల్లా కేంద్రంగా కొనసాగించారు. పల్నాడు జిల్లా కేంద్రం మార్పునకు కూడా కమిటీ సిఫార్సులు చేయలేదని తెలిసింది.

గుంటూరులో కలెక్టరేట్ ఎదుట దీక్షలో పాల్గొన్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

సమస్యలను పరిష్కరించకుంటే ఎస్‌పిడి ఆఫీసు ముట్టడి

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే డిసెంబర్ 10న ఎస్‌పిడి కార్యాలయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ముట్టడిస్తామని గుంటూరు జిల్లా సమగ్ర శిక్ష జెఎసి నాయకులు హెచ్చరించారు. ఎపి సమగ్ర శిక్షణ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం గుంటూరు, నరసరావుపేటలో పోరాట దీక్ష చేయగా పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. గుంటూరులో దీక్ష అనంతరం గ్రీవెన్స్‌లో అర్జీ అందజేయగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ధర్నా చౌక్‌లో దీక్ష అనంతరం కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపి వినతిపత్రం ఇచ్చారు. గుంటూరులో జెఎసి జిల్లా అధ్యక్షులు యస్ ప్రకాష్, కోశాధికారి ఎం.గంగరాజు, ఉపాధ్యక్షులు కె.కిరణ్ కుమార్, నరసరావుపేటలో జెఎసి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్, అధ్యక్షులు సాంబశివరావు, ఉపాధ్యక్షులు పి.రామకృష్ణ మాట్లాడుతూ గతంలో చేసిన 21 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఆరేళ్లుగా వేతనాలు పెంచలేదన్నారు. రాష్ట్ర విద్యా శాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులను విలీనం చేయాలని, పెరిగిన ధరలకు కనుగుణంగా వేతనాలు అన్ని కేటగిరీల ఉద్యోగులకూ పెంచాలని డిమాండ్ చేశారు. ఎంటిఎస్, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఒడిశా, పంజాబ్, కేరళ రాష్ట్ర ప్రభుత్వాల మాదిరి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎస్ఎస్ఎ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. గతంలో జిఒ 3 ప్రకారం పిఆర్‌సి ఆఖరి స్కేల్ వేతనాలు చెల్లించినట్లు ఇప్పటి పీఆర్సీ ప్రకారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా పథకానికి కేటాయించాల్సిన 40శాతం నిధులు ఈ బడ్జెట్ లో కేటాయించాలని డిమాండ్ చేశారు. మండల కేడర్‌లో నియామకమైన ఉద్యోగులను వందల కిలోమీటర్ల దూరంలో సుదూర ప్రాంతాలకు బదిలీ చేయటం సరికాదని, పల్నాడు జిల్లాకు బదిలీ చేసిన 11

2లో

నరసరావుపేటలో కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు

పరుగు పోటీలకు సిద్ధమైన అథ్లెట్లు

అథ్లెట్లతో అతిథిదులు

వర్సిటీలో అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గుంటూరు జిల్లా అస్మిత అథ్లెటిక్స్ లీగ్ పోటీలు అండర్ -14, 16 బాలబాలికలు విభాగాల్లో సోమవారం ప్రారంభమయ్యాయి. పోటీలను ప్రారంభించిన గుంటూరు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అఫ్రోజ్ ఖాన్, మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలికలు కూడా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో ముందంజలో ఉండాలన్నారు. క్రీడల ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని, క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని చెప్పారు. కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారుడు కె.కృష్ణమోహన్, అథ్లెటిక్ అసోసియేషన్ గుంటూరు జిల్లా కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్, జిల్లా అథ్లెటిక్స్ సంఘం చైర్మన్ జి.శేషయ్య, అథ్లెటిక్ క్రీడాకారులు, శిక్షకులు ఎస్.శివారెడ్డి, వెంకటేశ్వర్లు కె.రవి, కె.అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌ల ప్రతులు దహనం

ప్రజాశక్తి- తాడేపల్లి

బ్రిటిష్ కాలం నుండి కార్మిక వర్గం ప్రాణ తర్పణం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు స్థానంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన దుర్మార్గమైన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు తాడేపల్లిలోనే బోసు బొమ్మ సెంటర్లో లేబర్ కోడ్‌ల అమలు జీవో ప్రతులను ఆదివారం రాత్రి దహనం చేశారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు ప్రజా సంపదను దోచిపెట్టడానికి లేబర్ కోడ్‌లను తెచ్చిందని విమర్శించారు. పెట్టుబడిదారులకు కార్మికుల శ్రమను దోచిపెట్టేందుకు రోజుకు 14 గంటలు పని చేయమంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా బిజెపి విధానాలకు వంతపాడుతోందన్నారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర

కార్యదర్శులు దయా రమాదేవి, కె.ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.లక్ష్మణరావు, డి.లక్ష్మీనారాయణ, నాయకులు బి.ముత్యాలరావు, వి.దుర్గారావు, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

29న మంగళగిరిలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ది సంస్ద సహకారంతో ఈనెల 29న మంగళగిరిలోని విటిజెఎం అండ్ ఐవిటిఆర్ డిగ్రీ కాలేజిలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాను నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కషి చేస్తుందని, అందులో భాగంగానే జాబ్‌మేళాలు నిర్వస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాకు సుమారు 10కిపైగా కంపెనీలు పాల్గొంటున్నాయని,262 కంటే ఎక్కువ ఉద్యోగ అవకాశములు ఉన్నాయన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డిఆర్ఓ ఖాజావలి, ఆర్‌డిఓ శ్రీనివాసరావు, జిల్లా ఉపాధి కల్పనా అధికారి దుర్గాబాయి, జిల్లా నైపుణ్య అభివద్ది అధికారి కొండా సంజీవరావు పాల్గొన్నారు. సంజీవరావు మాట్లాడుతూ 10వ తరగతి నుంచి బి.టెక్ వరకు చదువు కొన్న వారు పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిన 18 –25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువత వారి బయోడేటా, సర్టిఫికెట్లు, ఆధార్ నకలు, పాస్‌పోర్ట్‌సైజు ఫొటోతో హాజరు కావాలన్నారు. ఇతర వివరాల కోసం జి.వి.ఎస్. సాయి కుమార్ (80745 97926), ఎస్‌కె. బాజీ (7780588993), పి. శ్రావణి (9347372996) నంబర్లలో సంప్రదించాలన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే ప్రవీణ్

ప్రజాశక్తి-అమరావతి

ప్రజాసమస్యలు పరిష్కరించే దిశగా 100 రోజులు – 100 గ్రామాల పర్యటనలో భాగంగా పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సోమవారం అమరావతి మండలం వైకుంఠపురంలో పర్యటించార. ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకన్నారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను విని త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. శానిటేషన్ మెరుగ్గా ఉండాలని, తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అనంతరం గ్రామ సమస్యల పై స్థానిక నాయకులతో చర్చించారు. గ్రామంలో తమ దష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించే దిశగా కషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులతో కలిసి భోజనం చేసి గ్రామంలో అభివృద్ధి పనులపై చర్చించారు.

ఎస్‌పిడి ఆఫీసు ముట్టడి

(మొదటి పేజీ తరువాయి)

మందిని తిరిగి పాత స్థానాల్లో నియమించాలని కోరారు. జాబ్ చార్ట్ ప్రకారం సాయంత్రం 5 దాటాక వేబినార్ల పేరుతో వేధించడం ఆపాలన్నారు. గుంటూరులో దీక్షకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యు.రాజశేఖర్, నరసరావుపేటలో దీక్షకు సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు డి.శివకుమారి సంఘీభావం తెలిపిమాట్లాడారు. గుంటూరులో సంధ్య, అరుణ్, మాబు సుభాని, మాధురి, మణి, పార్వతి, వినోద్, సుజిత్, చలపతి, చంద్ర, జ్యోతి, నరసరావుపేటలో ఖాసింవలి, మంజుషా, సుబ్బాయమ్మ, రజిని, జయప్రకాష్, లింగయ్య పాల్గొన్నారు.

భారీ వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు లో గ్రామస్తులు సోమ వారం భారీ వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు.భారీ వాహనాల రాకపోకలు కారణంగా దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నామని నిరసన తెలిపారు. గ్రామం బయటి నుంచి వాహనాల రాకపోకలు సాగేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలంటూ స్థానిక తులసీ థియేటర్ వద్ద ప్రధాన రహదారిపై బారికేడ్లను అడ్డుగా పెట్టి రోడ్డుపై బైఠాయించారు. దీంతో పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి.రాజధాని నిర్మాణ సామాగ్రితో వచ్చే భారీ వాహనాలు, ఇసుక లారీలు, ట్రాక్టర్ల కారణంగా రోడ్డు పక్క ఇళ్లలోకి దుమ్మూ,ధూళీ వస్తోందని, రోడ్డు మీద నడవాలన్న ఇబ్బందిగా ఉంటోందని గ్రామస్తులు వాపోయారు. సమాచారం తెలుసుకున్న సిఐ కొంకా శ్రీనివాసరావు సిబ్బందితో వచ్చి అనుమతి లేకుండా ఇష్టమొచ్చినట్లు రోడ్ల మీద నిరసన ఏమిటని అనడంతో గ్రామస్తులకు,పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగింది. సమస్య పై అర్జీ ఇవ్వాలని, సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని సిఐ చెప్పడంతో గ్రామస్తులు నిరసన విరమించారు.

ప్రారంభమైన 'రైతన్నా! మీ కోసం'

ప్రజాశక్తి-గుంటూరు

రైతన్నా! మీ కోసం కార్యక్రమం జిల్లాలో సోమవారం ప్రారంభం అయింది. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారీయా గుంటూరు రూరల్ మండలం చినపలకలూరులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. వ్యవసాయం, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్యరంగాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తోందన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో రూ. 308 కోట్లు ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో సగటున సంవత్సరానికి 15 శాతం వద్ధిరేటు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. సమర్ధమైన నీటి నిర్వహణతో అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలని, రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి వాటికి డిమాండ్ వచ్చిందన్నారు. చిరు ధాన్యాల సాగు మరింత పెరగాలని, ప్రకతి వ్యవసాయం పెద్ద ఎత్తున చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు బిందు సేద్యంపై 100 శాతం సబ్సిడీని ప్రభుత్వం పునరుద్ధరించిందన్నారు. రైతులకు పనిముట్లు పంపిణీ, కంబైన్డ్ హార్వెస్టర్లతో కూడిన కస్టమ్ హైరింగ్ కేంద్రాలు ఏర్పాటు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కిసాన్ డ్రోన్ లతో కూడిన గ్రామస్థాయి వ్యవసాయ యంత్రాల బ్యాంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని వాటిని వినియోగించుకోవాలని కోరారు. ఖరీఫ్‌లో 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని చెప్పారు. కొనుగోలు చేసిన 48 గంటలోనే చెల్లింపులు జరుపుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఇద్దరు కలిసి కత్తితో పొడిచి హత్య

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బాజీ మృతదేహం

నరసరావుపేట పట్టణ శివారు ఎస్ఆర్‌కెటి కాలనీ వద్ద సోమవారం యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. దీనిపై రూరల్ సిఐ ఎంవి సుబ్బారావు, ఎస్ఐ కిషోర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కొండలరావుపేటలో నివాసం ఉండే షేక్ బాజీ (34) ఎస్ఆర్‌కెటి కాలనీ వద్ద హోటల్లో పని చేసేవాడు. రెండు నెలల క్రితం తానే సొంతంగా టీ స్టాల్‌ను హోటల్ సమీపంలోనే పెట్టుకున్నాడు. అయితే హోటల్లో పని చేసే సందర్భంలో తాను కొనిచ్చిన ఫోన్ తాలూకు డబ్బులివ్వాలని హోటల్ యజమాని ఆరిఫ్ డిమాండ్ చేయడంతోపాటు బాజీ ఇంటికి వెళ్లీ గొడవపెట్టుకున్నాడు. దీంతో ఆరిఫ్‌పై బాజీ ఈనెల 15న వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఇద్దర్నీ పిలిపించి సర్దిచెప్పి పంపించారు. ఈ క్రమంలో బాజీ సోమవారం పొద్దున్నే టీస్టాల్ తీయడానికని ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఇద్దరు అడ్డగించి కత్తితో 7 పోట్లు పొడిచి వెళ్లిపోయారు. రక్తపు మడుగులో పడిఉన్న బాజీని స్థానికులు నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా కొద్దిసేపటికి మృతి చెందాడు. ఘటనా స్థలిని రూరల్ పోలీసులు పరిశీలించారు. హత్య జరిగిన ప్రాంతంలోని సిసి కెమెరాలను పరిశీలించగా దాడి చేసిన ఇద్దరిలో ఒకరు మహిళగా గుర్తించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. హోటల్ యజమాని ఆరిఫ్‌తో తమకు వివాదాలున్నాయని, వారే హత్యచేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు నిందితులిద్దరూ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్యతోపాటు ఒక కుమార్తె ఉంది.

ఆస్పత్రి వద్ద విలపిస్తున్న మృతుని కుటుంబీకులు

11, 12 తేదీల్లో టిజెపిఎస్ కళాశాలలో మెగా స్పోర్ట్స్ మీట్

ప్రజాశక్తి-గుంటూరు

స్టానిక టిజెపిఎస్ కళాశాలలో డిసెంబర్ 11, 12 తేదీల్లో 'మెగా స్పోర్ట్స్ మీట్ – 2025' నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండంట్ కె.వి.బ్రహ్మం తెలిపారు.సోమవారం స్పోర్ట్స్ మీట్ బ్రోచర్‌ని కె.వి.బ్రహ్మం, ట్రెజరర్ వి.కష్ణానంద్ ,పి.జి కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, ప్రిన్సిపాల్ డాక్టర్ కామేశ్వరశాస్త్రి, కోచ్ ఆర్.శివాజీ, వ్యాయామ అధ్యాపకులు వాసుదేవరరావు విడుదల చేశారు.ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ పాఠశాల, జూనియర్ కళాశాల విభాగంలో విద్యార్థులకు బాలుర, బాలికలకు ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహిస్తామని అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.హెచ్.కామేశ్వరశాస్త్రి మాట్లాడుతూ బాలురకు, బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, అథ్లెటిక్స్, టేబుల్ టెన్నిస్, షటిల్, వెయిట్ లిఫ్టింగ్, చెస్, క్యారెమ్స్ వంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ పోటీలలో పాల్గొనే వాళ్ళు తప్పనిసరిగా సంబంధించిన పాఠశాల లేదా కళాశాల నుండి గుర్తింపు కార్డ్ తీసుకుని రావాలని, ఎవరి క్రీడకు సంబంధించి వారి క్రీడా కిట్టు, యూనిఫామ్ వాళ్లే తెచ్చుకోవాలని, అలాగే క్రీడాకారులు వారి పుట్టిన తేదీ సర్టిఫికెట్స్ తెచ్చుకోవాలన్నారు. ఇతర వివరాలకు కళాశాల వ్యాయామ అధ్యాపకులు కె.వాసు దేవరరావు 80008314907, ఆర్.శివాజీ, అథ్లెటిక్స్ కోచ్ 9849703144 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సెక్రెటరీ, తదితరులు

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

తూర్పు ట్రాఫిక్ సిఐ అశోక్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని తూర్పు ట్రాఫిక్ సిఐ అశోక్‌కుమార్ కోరారు. స్థానిక మార్కెట్ సెంటర్‌లోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన ట్రాఫిక్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా వాడాలన్నారు.

ప్రమాదాల తీవ్రతను తగ్గించడంలో ఇవి కీలకం అని వివరించారు.మద్యపానం చేసి వాహనాలు నడపరాదన్నారు. స్థానిక రద్దీ నియంత్రణకు వాహనాలను ఎక్కడబడితే అక్కడ పార్కింగ్ చేయరాదన్నారు. పాదాచారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పాదాచారులు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్లను ఉపయోగించాలని కోరారు మరియు డ్రైవర్లు తప్పనిసరిగా పాదాచారులకు దారి ఇవ్వాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనలను అమలు చేయడంలో, ఉల్లంఘనలను రిపోర్ట్ చేయడంలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ సంస్కతిని పెంపొందించడంలో పౌరులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.గుంటూరు జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా మార్చడంలో సహకరించాలని అశోక్ కుమార్ కోరారు.

వి.జె డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

వి.జె డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో ద్వారకానగర్‌లో ప్రత్యేక శిబిరం సోమవారం ప్రారంభమైంది. శిబిరాన్ని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ ప్రారంభించారు. వారం రోజులపాటు నిర్వహించనున్న ఈ శిబిరంలో సామాజిక సేవా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, విద్యా ప్రచారం కార్యక్రమాలు చేపడతామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోచిపాత సురేష్ బాబు తెలిపారు.శిబిరం మొదటి రోజున మహిళా విద్యపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ద్వారకానగర్ సచివాలయం వార్డు వెల్ఫేర్ సెక్రెటరీ ఎస్. సుమలత మాట్లాడుతూ మహిళా విద్య సమాజంలో ఆర్థిక స్వావలంబనకు, కుటుంబ అభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు కీలకమని పేర్కొన్నారు. విద్య ద్వారా మహిళలు ఉద్యోగావ కాశాలు పొందడంతో పాటు సామాజికంగా బలపడతారని చెప్పారు. సచివాలయం అడ్మిన్ సెక్రటరీ భాను ప్రకాష్ మాట్లాడుతూ మహిళా విద్య ద్వారా బాల్యవివాహాలు, వరకట్నం, లింగ వివక్ష వంటి సామాజిక సమస్యలను తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. చదువుకున్న మహిళ సమాజాన్ని మార్పు దిశగా నడిపించగలదని అన్నారు.కళాశాల కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న బేటీ బచావో, బేటీ పడావో, సర్వ శిక్షా అభియాన్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, మహిళా విద్యార్థుల కోసం ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, సైకిల్ పథకాలు వంటి పథకాలను వినియోగించుకొని ప్రతి మహిళా విద్యను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ గంజి లక్ష్మీ, ప్రోగ్రాం అధికారులు గోచిపాత సురేష్ బాబు, శిఖ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

గుంటూరు జిల్లా కొల్లిపర మండలం తూములూరు గ్రామానికి చెందిన కర్రి ఉదయ్ కిరణ్, తండ్రి చంద్రశేఖరరావు నవంబర్ 20వ తేదీన మా స్వగ్రామమైన తూములూరు నుండి జిరాక్స్ నిమిత్తం కొల్లిపర వెళ్లే దారిలో నా **G 4099020** నెంబరు గల పాస్‌పోర్ట్ మరియు టెన్త్ ఇంటర్ డిగ్రీ పీజీ ఒరిజినల్ మార్కు లిస్టులో ఉన్న కవర్ జారిపోయినది కావున దయచేసి ఎవరికైనా దారిలో దొరికినచో 9177267267 నెంబర్‌కు ఫోన్ చేసి ఇవ్వగలరు.

గాయపడిన వ్యక్తి

ఘర్షణలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - దుర్గి

మాచర్ల మండలం లింగాపురంలో ఇరువురి మధ్య దాడి చోటుచేసుకోవడంతో ఇరువురికీ గాయాల య్యాయి. గ్రామానికి చెంది న జింకల వెంకటేశ్వర్లు, రాగి నాగేశ్వరరావు మధ్య గతం నుంచి గొడవలు న్నాయి. తాజాగా ఇరువురు ఒకరిపై ఒకరు దాడి చేసు కున్నారు. ఇద్దరూ మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రూరల్ పోలీ సులు దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE-CUM-VIII ADDL CHIEF JUDICIAL MAGISTRATE, RANGA REDDY, AT CHEVELLA
O.S. No. 349 OF 2025

BETWEEN:
Dr. Pratap Chandra Rath
AND
... Plaintiffs
1. M. Divya Krupa, D/o. Mak Danam,
2. MAK Danam, S/o. Unknown,
Both r/o. 4th lane, Vidhya Nagar, Guntur, AP. And also at Flat No. 107, Janapriya Apartments, Umanagar, Kundanbhag, Sec-bad-500016.
3. Madhuvada Srinivas Goud,
4. Ammireddy Vineeth Reddy,
5. Kuchi Shishir Chandra Sharma
...Defendants

To,
1. M. Divya Krupa, D/o. Mak Danam, aged about 42 years, Occ: Unknown,
2. MAK Danam, S/o. Unknown, Aged about 80 years, Occ: Unknown, Both r/o. 4th lane, Vidhya Nagar, Guntur, AP. And also at Flat No. 107, Janapriya Apartments, Umanagar, Kundanbhag, Sec-bad-500016.

Whereas the above-named Plaintiff have filed the above case for Perpetual Injunction to restrain the defendants and their agents from interfering in Plaintiff's property, i.e., All the agricultural land in Sy. No. 197, Plot No. 4, admeasuring Ac.0.9.4 Gts situated in Pedda Mangalaram Village and Grampanchyat, Moinabad Mandal, Ranga Reddy District. The case is posted to **16.12.2025** for the appearance of Defendant No. 1 & 2 i.e., M. Divya Krupa and MAK Danam. If you fail to appear either in person or through an advocate on the above said date and time at **10:30** am before the Hon'ble Court and the matter will be heard and decided by Exparte.

By order of the Court.
E Venkata Siddhartha
Counsels for the Plaintiffs
Office at # Plot No.G2, 5th floor, Road No. 1, Jubilee Hills, Hyd-500033.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) NARASARAOPET
OS No; 18/2024

బిట్వీన్ :
రంగావజ్ఝుల కోటేశ్వరరావు ... వాది
And
1) కె. శత్రుఘ్నుడు,
2) కె. లక్ష్మణరావు,
3) మురికిపూడి శేష పద్మజ D/o పూర్ణచంద్రరావు, 48 సంవత్సరాలు, హిందువు R/o కృష్ణనగర్,గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా.
4) కె.చంద్రశేఖరరావు ...ప్రతివాదులు

పై నెంబరు. దావాలో 3వ ప్రతివాదికి శ్రీ కోర్టు వారి నుండి అనేక పర్యాయములు దావా సమన్లు పంపినను తీసుకొనని కారణంగా ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ యొక్క సమన్లు నిమిత్తం ది.10-12-2025న వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా తేదీన ఉదయం 10-30 ని.లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడు నని ఇందు మూలంగా తెలియజేయండమైనది.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు
వాయిదా ది.10-12-2025

ఇట్లు.
కె.బుచ్చిదంతాచారి,
అరండల్ పేట, నరసరావుపేట.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఒ.యస్.నెం.1211/2021

బిట్వీన్:
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గుంటూరు మెయిన్ బ్రాంచ్,శనక్కాయలఫ్యాక్టరీ రోడ్డు, గుంటూరు సిటీ, తరపున అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ...వాది.
మరియు
గొట్టం వెంకట రెడ్డి,యజమాని:రుద్రాణి చిల్లీస్ ఎక్స్ పోర్ట్ ఇంపోర్ట్ ... ప్రతివాది.
టు,
గొట్టం వెంకట రెడ్డి, తండ్రి.రామ కోటి రెడ్డి, యజమాని:రుద్రాణి చిల్లీస్ ఎక్స్ పోర్ట్ ఇంపోర్ట్, నివాసం. యల్.ఐ.జి-118, నల్లపాడు రోడ్డు, సాయి బాబా గుడి వెనుక, హౌసింగ్ బోర్డు, అంకిరెడ్డి పాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522005

పై నెంబరు దావాలో వాది, బ్యాంక్ వారికి రావలసిన బాకీ వసూలు కొరకు దాఖలు చేసిన దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను మీకు ముట్టనందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.17-12-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉగం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో సదరు దావా మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:17-12-2025

గోవిందు సుధామాధురి,
వాది తరపు అడ్వకేట్,
గుంటూరు,

పేరు మార్పు

నేను, నెం. 4580237K, ర్యాంక్ - HAV, పేరు: తుమ్మేటి శివ కుమార్, 22 మహర్ రెజిమెంట్‌కు చెందిన వాడిని. ఇంటి చిరునామా: నిడుబ్రోలు గ్రామం, పొన్నూరు పోస్ట్, పొన్నూరు తాలూకా, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్-522124. పేరు మార్పు వివరాలు: నేను నా కుమారుడి పేరును 'టి మహేష్' నుండి 'తుమ్మేటి మహేష్' గా మార్చాను. నా కుమారుడి అన్ని పత్రాలలో ఈ మార్పు కోసం 03 నవంబర్ 2025 తేదీన గుంటూరులోని కలెక్టర్ కార్యాలయం ఎదుట అఫిడవిట్ సమర్పించబడింది.

బహిరంగ ప్రకటన

ప్రస్తుతానికి రికార్డు ప్రకారం ఉన్న పేరు మళ్లీనేని భవాని శంకర్ క్రొత్తగా మారుస్తున్న పేరు మలినీడి భవాని శంకర్ తల్లిదండ్రుల నుంచి వచ్చిన పేరు మలినీడి భవాని శంకర్. అయితే ఆధార్ లో తప్పుగా మళ్లీనేని భవాని శంకర్ అని నమోదయింది. అన్ని సర్టిఫికెట్లలో కూడా ఇదే పేరు వచ్చింది. కనుక ఈ పేరును మళ్లీనేని భవాని శంకర్ కాకుండా **మలినీడి భవాని శంకర్** గా పిలుచుటకు మార్చుకొనుట నిమిత్తం.

మలినీడి భవాని శంకర్,
తండ్రి మలినీడి శ్రీనివాసరావు
డోర్.నెం. **6-50**, పసుమర్రు గ్రామం,
చిలకలూరిపేట మండలం, పల్నాడు జిల్లా.
సెల్ నెం. **9030931598.**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
भारत सरकार का उपक्रम
భారత ప్రభుత్వ రంగ సంస్థ

పట్నంబజార్ బ్రాంచి-01502
డోర్.నెం.4-3-34, హిందు కాలేజ్ వెనుక, జిటి రోడ్డు, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్.

డిమాండ్ నోటీసు

Notice under Sec.13(2) read with Sec.13(3) of Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002.

ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు): 1. శ్రీ కోలుకొండ సాంబ శివ రావు, చిరునామా: హెచ్.నెం. 4-5-165, 2వ లైన్, కొరిటెపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **సహ-దరఖాస్తుదారు(లు): 2. శ్రీమతి కోలుకొండ రజని కుమారి,** భర్త: కోలుకొండ సాంబ శివ రావు, చిరునామా: హెచ్.నెం. 4-5-165, 2వ లైన్, కొరిటెపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007.

ఫెసిలిటీ రకం	ఎన్.పి.ఏ ది.17.10.2025 నాటికి ఉన్న బకాయి	వర్తించని వడ్డీ	మొత్తం బకాయి
CMTCC 560331000026615	Rs. 4,96,883.38 Ps	Rs. 12,857/-	Rs. 5,09,740.38 Ps

గౌరవనీయులైన సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) తో చదవబడే సెక్షన్ 13(3) క్రింద **ది. 30-10-2025**వ తేదీన అధీకృత అధికారి మీకు చెందిన లోన్ ఖాతా/ల లోని బకాయిలను తిరిగి చెల్లించమని మీరు చివరిగా తెలిపిన చిరునామాకు నోటీసును అందిచలేకపోయాము. కాబట్టి చెప్పబడిన డిమాండ్ నోటీసులోని విషయాలను ఈ వార్తా పత్రికలో ప్రచురిస్తున్నాము. మీరు పొందిన క్రెడిట్ సౌకర్యాలు / ఋణ సౌకర్యాలను **ది. 17-10-2025**న నిరర్ధక ఆస్తి (**NPA**) గా పరిగణిస్తున్నాము. మీరు ఋణాన్ని పొందినప్పుడు ఋణపత్రాలను అమలు చేసి బ్యాంక్‌కు అనుకూలంగా భద్రతా ఆస్తిని సృష్టించారు. క్రెడిట్ సౌకర్యాలు మరియు సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. **ది. 31-10-2025** నాటికి బకాయి మొత్తం **రూ. 5,09,740.38 పై** (అక్షరాలా ఐదు లక్షల తొమ్మిది వేల ఏడు వందల నలభై రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే).

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా: గుంటూరు జిల్లా, నల్లపాడు గ్రామం, నల్లపాడు పంచాయతీ ఏరియా, డి.నెం. 183/ఏ లోని ఎకరా 7.49 సెంట్లు, మరియు డి.నెం. 183/బి లోని ఎకరా 7.41 సెంట్లు మొత్తం ఎకరా 14.90 సెంట్లు విస్తీర్ణంలో నుండి ఎకరా 3.00 సెంట్లు లోని, ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం. 26 గా కొలవబడిన 201 1/2 చదరపు గజాల స్థలం యొక్క హద్దులు: **ఆస్తి హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 27, **పడమర:** ప్లాట్ నెం. 55, **ఉత్తరం:** ప్లాట్ నెం. 25, పై హద్దుల లోపల 201 1/2 చదరపు గజాల ఖాళీ స్థలం.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13 (2) ప్రకారం పైన పేర్కొన్న **ది. 31.10.2025** నాటికి **రూ. 5,09,740.38 పై** (అక్షరాలా ఐదు లక్షల తొమ్మిది వేల ఏడు వందల నలభై రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసి ఉంటుంది. మీరు దానిని పాటించడంలో విఫలమైతే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకోవడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి మేము అర్హులము. చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, నోటీసు అందిన తేదీ నుండి మీరు పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు బ్యాంక్ ముందస్తు అనుమతి లేకుండా బదిలీ చేయకూడదు. సెక్యూర్డ్ ఆస్తులను అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను దయచేసి గమనించగలరు.

తేది : 30.10.2025 **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

డిమాండ్ నోటీసు

NOTICE UNDER SECTION 13(2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

ఋణగ్రహీత/డైరక్టర్స్/ప్రమోటర్స్: 1. మెస్సర్స్ శ్రీ దుర్గా భవాని ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ వంకాయలపాటి పూర్ణచంద్ర రావు, తండ్రి: అప్పారావు, డి.నెం. 2/74, కామేశ్వరమ్మ గుడి వీధి, ఎన్.టి.ఆర్ విగ్రహం సెంటర్, తిమ్మాపురం గ్రామం, ఎడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా-522233. **2. శ్రీ వంకాయలపాటి పూర్ణచంద్ర రావు,** తండ్రి: అప్పారావు, తిమ్మాపురం గ్రామం, ఎడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా-522233. **హామీదారు: శ్రీ నాగభీరు నరేంద్ర,** తండ్రి: రామారావు, తిమ్మాపురం గ్రామం, ఎడ్లపాడు, గుంటూరు-522233.

ఫెసిలిటీ రకం	మంజూరు మొత్తం (రూ.)	NPA తేది. 30.09.2025 నాటికి బకాయి మొత్తం
192213100000557	Rs. 21,00,000/-	Rs. 34,41,922.90
192230100088962	Rs. 4,20,000/-	Rs. 5,70,181.15
192230100088971	Rs. 2,10,000/-	Rs. 2,93,687.05
192230100096332	Rs. 1,31,781/-	Rs. 1,13,829.63

గౌరవనీయులైన సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (2) తో కలిపి సెక్షన్ 13(3) క్రింద **ది. 15.10.2025**వ తేదీన అధీకృత అధికారి మీకు చెందిన లోన్ ఖాతా/ల లోని బకాయిలను తిరిగి చెల్లించమని మీరు చివరిగా తెలిపిన చిరునామాకు నోటీసును అందిచలేకపోయాము. కాబట్టి చెప్పబడిన డిమాండ్ నోటీసులోని విషయాలను ఈ వార్తా పత్రికలో ప్రచురిస్తున్నాము. మీరు పొందిన క్రెడిట్ సౌకర్యాలు / ఋణ సౌకర్యాలను **ది. 31.03.2021** న నిరర్ధక ఆస్తి (**NPA**) గా పరిగణిస్తున్నాము. మీరు ఋణాన్ని పొందినప్పుడు ఋణపత్రాలను అమలు చేసి బ్యాంక్‌కు అనుకూలంగా భద్రతా ఆస్తిని సృష్టించారు. క్రెడిట్ సౌకర్యాలు మరియు సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు ఈ క్రింద విధంగా ఉన్నాయి. క్రెడిట్ సౌకర్యాలు **ది.30.09.2025** నాటికి బకాయి మొత్తం **రూ. 44,19,620.73** (అక్షరాలా నలభై నాలుగు లక్షల పంతొమ్మిది వేల ఆరు వందల ఇరవై రూపాయల డెబ్బై మూడు పైసలు మాత్రమే).

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా:

ఆస్తి 1: గుంటూరు రెవెన్యూ జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్-జిల్లా, తిమ్మాపురం గ్రామం, అసెస్‌మెంట్ నెం. 86, డి.నెం: 312/ఏ, డోర్ నెం. 2-45లో గల నివాస స్థలం మరియు భవనం విస్తీర్ణం గల 72.60 చదరపు గజాల స్థలం శ్రీ వంకాయలపాటి పూర్ణచంద్ర రావు గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** అమలు చేయువారి మిగులు స్థలం, **దక్షిణం:** పోలూరి ఆంజనేయులు, **పడమర:** పంచాయతీ బజారు, **ఉత్తరం:** హరి ప్రసాద్ గారి ఆస్తి.

ఆస్తి 2: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, ఎడ్లపాడు మండలం, తిమ్మాపురం గ్రామం, ఎస్.నెం. 41/ఏ లో గల నివాస స్థలం విస్తీర్ణం ఎకరా 0.10 సెంట్లు శ్రీ వంకాయలపాటి పూర్ణచంద్ర రావు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** వంకాయలపాటి కృష్ణ చైతన్య గారికి చెందిన భూమి, **దక్షిణం:** పల్లపు దానయ్య మొదలైన వారికి చెందిన భూమి, **పడమర:** సర్కార్ డొంక, **ఉత్తరం:** వంకాయలపాటి హరి ప్రసాద్ గారికి చెందిన భూమి.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) ప్రకారం పైన పేర్కొన్న **రూ. 44,19,620.73** (అక్షరాలా నలభై నాలుగు లక్షల పంతొమ్మిది వేల ఆరు వందల ఇరవై రూపాయల డెబ్బై మూడు పైసలు మాత్రమే) మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసి ఉంటుంది. మీరు దానిని పాటించడంలో విఫలమైతే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద ఉన్న అన్ని లేదా ఏవైనా హక్కులను వినియోగించుకోవడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి మేము అర్హులము. చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, నోటీసు అందిన తేదీ నుండి మీరు పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు బ్యాంక్ ముందస్తు అనుమతి లేకుండా బదిలీ చేయకూడదు. సెక్యూర్డ్ ఆస్తులను అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలను దయచేసి గమనించగలరు.

గమనిక: 09.08.2021 తేదీన సెక్షన్ 13(2) క్రింద SARFAESI Act 2002 ప్రకారం జారీ చేయబడిన మునుపటి డిమాండ్ నోటీసు రద్దు చేయబడినది.

తేది: 15.10.2025 **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

పలకలూరు బ్రాంచి
చైతన్య స్కూల్ దగ్గర, ప్రవీణ్ హాస్పిటల్ వెనుక, పేరేచర్ల రోడ్డు, గుంటూరు, ఏపి-522009

అమ్మకానికి ముందు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం - 2002 (SARFAESI చట్టం - 2002) లోని రూల్ 8 (6) లోని నిబంధనల ప్రకారం జారీ చేయబడింది.

టు,
ఋణగ్రహీత : శ్రీమతి రవీంద్ర అను, భర్త: శ్రీ ప్రభాకర్, ఆర్/ఓ. డి.నెం. 9-6-34, 46-1-34, మోటుపల్లివారి వీధి, రైలుపేట, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522001. **శ్రీమతి రవీంద్ర అను,** భర్త: శ్రీ ప్రభాకర్, డి.నెం. 387/ఏ, ఆర్/ఓ. డోర్ నెం. 7-6-846/38, రాజీవ్ గాంధీ నగర్, 6/4, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522001

డియర్ సార్ / మేడమ్,
సబ్జెక్ట్ : సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) **రూల్స్, 2002 లోని సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేసి చట్టం - 2002) లోని రూల్ 8 (6) క్రింద నోటీసు.**

బ్యాంక్ ఆఫ్ బరోడా, పలకలూరు బ్రాంచి యొక్క అధీకృత అధికారి, ఆ చట్టంలోని యు/సెక్షన్ 13 (2) నిబంధన 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుని, **ది. 03-06-2025న డిమాండ్ నోటీసు** జారీ చేశారు. ఋణగ్రహీతలు / చట్టపరమైన వారసులకు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసు ప్రకారం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా తెలియజేశారు. మరియు ఋణగ్రహీతలు / హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆ చట్టంలోని యు/సెక్షన్ 13 (4) మరియు నిబంధనలలోని నిబంధన 4 మరియు / లేదా నిబంధన 8 ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, **ది. 25-08-2025 నాటి స్వాధీన నోటీసు**లో పూర్తిగా వివరించిన విధంగా సెక్యూర్డ్ ఆస్తులను (ఇక్కడ పేర్కొన్న ఆస్తులుగా సూచిస్తారు) స్వాధీనం చేసుకున్నారు మరియు సర్ఫేసి చట్టం క్రింద పరిగణించబడిన నియామకాలలోని నియమం 8 (1) మరియు నియమం 8 (2) కి అనుగుణంగా, స్థానిక భాషలో మరియు ఆంగ్ల వార్తా పత్రికలలో సంబంధిత తేదీలలో స్వాధీన నోటీసును ప్రచురించారు.

ఋణగ్రహీత / హామీదారు యొక్క స్థిరాస్తుల స్వాధీనానికి అనుగుణంగా, ఎర్ఫేసి చట్టం2002, సెక్షన్ 13(4)(ఎ) క్రింద ఇవ్వబడిన అధికారాను వినియోగించుకుని, క్రింది సంతకం చేసిన వ్యక్తి ఈ ఆస్తులను అమ్మకం ద్వారా బ్యాంక్ బకాయిలను వసూలు చేయాలని ప్రతిపాదిస్తున్నారు. అందువల్ల, సబ్జెక్టు చట్టం మరియు దాని క్రింద రూపొందించిన నిబంధనల ప్రకారం, భద్రతా ఆసక్తి, (అమలు) రూల్స్, 2002లోని రూల్ 8 (6) ప్రకారం సంబంధిత తేదీలలో పూర్తి బాధ్యతను విడుదల చేయడానికి 30 రోజుల నోటీసును విక్రయానికి ముందు జారీచేయబడినది.

మీ అందరికి ఈ నోటీసు తేది నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును ప్లస్ తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న దిగువ చెప్పబడిన ఆస్తిని విడిపించుకోవలసినగిగా చిట్టచివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, **"ఎక్కడ ఏది ఉన్నదో అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది సహాయం లేకుండా"** పద్ధతి ద్వారా నిబంధనలలో పేర్కొన్న క్రింది పద్ధతుల్లో దేనినైనా అనుసరించడం ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. :

(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా **(బి)** పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా
(సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగా వేలం నిర్వహించుట ద్వారా లేదా
(డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

స్థిరాస్తుల వివరణ

గుంటూరు జిల్లా (ఇప్పుడు పల్నాడు జిల్లా), నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట సబ్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట మున్సిపల్ ఏరియా లో ఆస్తులు ఉన్నవి.
షెడ్యూల్ : గుంటూరు జిల్లా, గుంటూరు ఎస్.ఆర్.ఓ. గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, డి.నెం. 387/ఏ, పాత అసిస్ట్ నెం. 46053-01, కొత్త అసిస్‌మెంట్ నెం. 51925, ప్రస్తుతం అసిస్‌మెంట్ నెం. 1021051925, డి.నెం. 7-6-864/38 వద్ద 147.00 చ॥గ॥లు లేదా 122.09 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము మరియు అందలి గల ఆర్‌సిసి రూఫ్ డాబా ఇల్లు. **హద్దులు : తూర్పు :** కాటం శ్రీనవాసరావు గారి ఆస్తి - 49 అ॥, **పడమర :** బి. వల్య నాయక్ గారి ఆస్తి - 49 అ॥, **ఉత్తరం :** చిట్టిపోతుల వెంకటేశ్వరరావు గారి ఆస్తి - 27 అ॥, **దక్షిణం :** రోడ్డు - 27 అ॥.

<table>
<tr><th>సౌకర్యాల వివరాలు</th><th>డిమాండ్ నోటీసు తేది</th><th>స్వాధీనత నోటీసు తేది</th><th>స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది</th></tr>
<tr><td rowspan="2">హోమ్ లోన్ అకౌంట్ నెం. 92680600003895</td><td>03-06-2025</td><td>25-08-2025</td><td>26-08-2025</td></tr>
<tr><td colspan="3">ది. 30-06-2022 నాటికి చెల్లించాల్సిన బకాయి మొత్తం
ది. 31-05-2025 నాటికి రూ. 40,95,620.50/- (అక్షరాలా నలభై లక్షల తొంభై ఐదు వేల ఆరు వందల ఇరవై రూపాయల యాభై పైసలు మాత్రమే) + ది. 31-05-2025 నుండి చెల్లించని వడ్డీ మరియు ఇతర ఖర్చులు అమలు తేదీ వరకు ఏదైనా ఉంటే</td></tr>
</table>

చట్టం నందు / అములులోనున్న ఏదైనా ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

తేది : 12-11-2025
ప్రదేశం : పలకలూరు

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా, లక్ష్మీపురం గుంటూరు

రైతులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

వరికపూడిసెలను నిర్మించకుంటే రాజకీయ సన్యాసం : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - వెల్దుర్తి

సాగుకు సాంకేతికత తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండల పరిధిలోని శిరిగిరిపాడు గ్రామంలో సోమవారం నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గ్రామంలో పర్యటించి కార్యక్రమ ఉద్దేశాన్ని రైతులకు వివరించారు. సాగుకు అవసరమైన యంత్రాలను సబ్సిడీపై అందిస్తున్నామని, పంటలకు మద్దతు ధరలు, ధరల స్థిరీకరణ నిధి, పంటల బీమా అమలు చేస్తున్నామని చెప్పారు. వరికపూడిసెల ప్రాజెక్టును నిర్మించకుంటే రాజకీయ సన్యాసాన్ని తీసుకునేందుకైనా వెనకాడనన్నారు. 84 వేల ఎకరాలకు సాగునీరు, లక్షలాదిమందికి తాగునీటి అందించే బృహత్తర ప్రాజెక్ట్ వరికపూడిసెల అని చెప్పారు. కార్యక్రమంలో ఎడిఎ జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ రాజశేఖర్ నాయక్, ఏవో బాలాజీ గంగాధర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారుడికి ఎమ్మెల్యే సత్కారం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఇటీవల బహ్రెయిన్‌లో జరిగిన యూత్ ఆసియన్ గేమ్స్‌లో భారత యువ కబడ్డీ జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన కబడ్డీ ఆటగాడు గద్దె హరీష్‌ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం సత్కరించారు. నియోజకవర్గంలోని క్రీడాకారుల అవసరాలను తీర్చడంలో తాను సహాయం చేస్తానని ప్రకటించారు. క్రీడాకారులకు 24 గంటలూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే చెప్పారు.

జిల్లాస్థాయి చెకుముకి సైన్ సంబరాల్లో పెదకూరపాడుకు రెండవ స్థానం

ప్రజాశక్తి - పెదకూరపాడు

జిల్లాస్థాయిలో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పెదకూరపాడు జెడ్‌పి పాఠశాలకు విద్యార్థులు దాసరి అను, షేక్ ఆసిఫా తబుసుమ్, షేక్ హసిమా ఖూటాన్ రెండో స్థానం సాధించారు. బహుమతిని జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కెవిఎస్ లక్ష్మణరావు నుండి అందుకున్న వీరిని హెచ్‌ఎం కెవి రమణ, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ షేక్ హిదయతుల్లా అభినందించారు.

లేబర్ కోడ్‌ల అమలును నిలిపేయాలి

- **ప్రతులను దహనం చేసిన మున్సిపల్ కార్మికులు**
- **రేపటి నిరసనల జయప్రదానికి పిలుపు**

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కార్మిక, ఉద్యోగ వర్గాన్ని పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌ల అమలు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలార్ మసూద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనియన్ ఆధ్వర్యంలో నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం, మస్తర్ పాయింట్ల వద్ద లేబర్ కోడ్ జీవో ప్రతులను కార్మికులు సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా సిలార్ మసూద్ మాట్లాడుతూ లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా బుధవారం నిరసన ర్యాలీ చేస్తామన్నారు. లేబర్ కోడ్‌లు అమలైతే నిరసన చేసే హక్కు కూడా కార్మికులు కోల్పోతారని, యాజమాన్యంతో ఉమ్మడి భేరాసారాలాడే హక్కు, సమ్మె హక్కు ఉండవని చెప్పారు. సంఘాలు పెట్టుకునే వీలూ లేకుండా కోడ్‌లను రూపొందించారని తెలిపారు. వీటిపై కేంద్ర ప్రభుత్వం వెనక్కు తగ్గకపోతే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు షేక్ చిన్న అల్లాబక్షు, సోమశేఖర్, బి.శ్రీనివాసరావు, రంగనాయకులు, నాగరాజు, జి.సామ్రాజ్యం, ఖాసీం, పి.నవీన్, లక్ష్మారెడ్డి, పి.నాగయ్య, రమణ, వాసు, ఖాదర్, శివరామిరెడ్డి, జీవరత్నం, పి.ఏసు, వీరకుమార్, వెంకటేశ్వర్లు, డి.ఉదయమ్మ, కె.మరియమ్మ, పి.కొండయ్య, కృష్ణవేణి, ముత్యాలమ్మ, సమాధానం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని బంగ్లా సెంటర్ నుండి అంబేద్కర్ బొమ్మ వరకు ర్యాలీ చేసి లేబర్ కోడ్ ప్రతులను దహనం చేశారు. సిఐటియు మండల కన్వీనర్ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని, కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెడుతోందని మండిపడ్డారు. లేబర్ కోడ్‌లను రాష్ట్రంలోనూ అమలు చేయడానికి ఇక్కడి ప్రభుత్వం సిద్ధమైందని, 8 గంటల పని విధానం బదులుగా 12 గంటలు 13 గంటలు పని చేయించాలని

చట్టాలు సవరణ చేస్తోందని, రాత్రివేళ మహిళలు పని చేయించుకోవచ్చంటూ చట్టాలు చేస్తోందని విమర్శించారు. ఈ విధానాలపై కార్మిక వర్గం పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కె.కృష్ణవేణి, బి.కోటేశ్వరరావు, నరసింహారావు, సురేష్, కె.గురవయ్య, గ్లోరీ, అరుణ, అనూష, మేరీ, ప్రసన్న, పరమేశ్వరరావు, రామయ్య, షేక్ బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడాలని సిపిఐ ఏరియా కార్యదర్శి టి.బాబురావు అన్నారు. లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా ఈనెల 26న నరసరావుపేటలో జరిగే నిరసన ప్రదర్శన జయప్రదం కోసం స్థానిక కళామందిర్ సెంటర్‌లోని భవన నిర్మాణ కార్మికసంఘం కార్యాలయం వద్ద ప్రచారం చేశారు. కె.సాంబయ్య, టి.సుభాని మేస్త్రి, శ్రీను పాల్గొన్నారు.

30వ తేదీలోగా ఆదాయపు పన్ను చెల్లించాలి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : ఈనెల 30వ తేదీ లోపు 2024-25 సంవత్సరానికి గాను ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఆదాయపు పన్ను చెల్లించాలని పిడుగురాళ్ల అసిస్టెంట్ కమిషనర్ నారాయణ శాస్త్రి సోమవారం ఓ ప్రకటనలో కోరారు. వృత్తి, వ్యాపారం చేస్తున్నవారు ప్రొఫెషనల్ టాక్స్ చట్టంలో పేర్కొన్న రేట్ల ప్రకారం పన్ను ఆన్‌లైన్ ద్వారా చెల్లించాల్సి ఉంటుందని, ఏడాదికి టర్నోవర్ ఉన్న జీఎస్టీ నమోదు చెల్లింపుదారులు వృత్తి పన్ను ఏడాదికి ఒకసారి చెల్లించాలని, ఒక సంస్థలో తమ ఉద్యోగులకు నెలకు రూ.15,000 మించి జీతం చెల్లిస్తున్న ప్రతి యజమాని వారి ఉద్యోగుల తరపున వృత్తి పన్నును ప్రతి నెలా చెల్లించాలని, ఇందుకుగాను, ఉద్యోగుల వివరాలైన ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్, మొబైల్ నంబరు, మెయిల్ ఐడి నవంబరు 30 వతేదీలోపు తప్పనిసరిగా అప్ లోడ్ చేయడం ద్వారా డిసెంబర్ నెలలో ప్రొఫెషన్ ట్యాక్స్ రిటర్న్ వేయాలని వివరించారు. ఇందుకోసం మొదటగా ఏపీ ప్రొఫెషన్ ట్యాక్స్ పోర్టల్ నందు లాగిన్ అయి, రిజిస్ట్రేషన్ పొందాలని, యూజర్ ఐడీ పాస్వర్డ్ క్రియేట్ చేసుకోవాలని, ఆధార్ అథెంటికేషన్ చేయడం ద్వారా ఓటీపీ పొంది తదుపరి సంస్థ తరుపున వార్షిక చెల్లింపు చేయాల్సినవారు ఫారం 2 రిజిస్ట్రేషన్, ఉద్యోగుల తరపున నెలవారి చెల్లించేవారు ఫారం 1 రిజిస్ట్రేషన్ పొందుటద్వారా పీటిన్ జెనెరేట్ అవుతుందని పేర్కొన్నారు. జీఎస్టీ కలిగి ఉన్నవారు ఆ వివరాలతోనే నమోదు కావచ్చని, లేనివారు ఆధార్, పాన్ బ్యాంక్ అకౌంట్ అప్ లోడ్ చేయడంద్వారా రిజిస్ట్రేషన్ నంబరు పొందాలని తెలిపారు. ప్రతి వ్యాపార సంస్థ వారికి సంబంధించిన పార్టనర్లు లేదా డైరెక్టర్లు, అదనపు వ్యాపార స్థలాలకు విధిగా రిజిస్ట్రేషన్ పొంది వార్షిక ప్రాతిపదికన పన్ను చెల్లించాలని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియ నవంబరు 30 వతేదీ లోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇంకా వివరాలు కావాలంటే డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ శేషగిరిరావు : 9494467354, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్-2 సిహెచ్.నాగేంద్రం 9949992615కు సంప్రదించాలని, పట్టణంలోని ఆదాయపు పన్ను శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ఇళ్ల మధ్య సెల్ టవర్ వద్దని వినతి

ప్రజాశక్తి - పెదకూరపాడు : స్థానిక పాలకేంద్రం సమీపంలోని ఇళ్ల మధ్య చేపట్టిన సెల్‌టవర్ నిర్మాణాన్ని తక్షణం నిలిపేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దారు ధనలక్ష్మి, ఎంపీడీఓ సాయిలీలకు సోమవారం వినతిపత్రాలు ఇచ్చారు. తమ అభిప్రాయాలను లెక్కచేయకుండా సెల్ టవర్ నిర్మాణానికి ఇండస్ టవర్స్ లిమిటెడ్ కంపెనీకి పంచాయతీ అనుమతి ఇవ్వడం సరికాదనానరు. టవర్ వల్ల రేడియేషన్ ప్రభావం ఎక్కువగా ఉండి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రమాదం చూపే అవకాశం ఉందని, జనావాసాలకు దూరంగా నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నెలకుదిటి గిరిప్రసాద్, చెన్నుపాటి బుల్లిబాబు, తుమాటి బసవయ్య, చలపతిరావు, రవి, కూరపాటి సుబ్బారావు పాల్గొన్నారు.

విఆర్‌ఎలకు పే స్కేలు అమలు చేయాలి

- **ఎనిమిదేళ్లుగా పెరగని జీతాలు**
- **ఖాళీలు భర్తీ చేయకుండా, ప్రమోషన్లు ఇవ్వకుండా అక్రమ డ్యూటీలు**
- **ఆర్‌డిఒ కార్యాలయాల వద్ద గ్రామ సహాయకుల నిరసన**

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

విఆర్‌ఎలకు పే స్కేలు జీతాలు అమలు చేయాలని, ప్రమోషన్లు ఇచ్చి ఖాళీలను భర్తీ చేయాలని, నామిని సమస్యలను పరిష్కరించాలని విఆర్‌ఎల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురజాల ఆర్‌డిఒ కార్యాలయం విఆర్‌ఎలు సోమవారం చేపట్టిన నిరసలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలైనా తమ సమస్యల్లో ఏ ఒక్కటీ పరిష్కారం చేయలేదని, ఎనిమిదేళ్లుగా జీతాలు పెరగక ఆర్థిక అవస్థలు పడుతున్నామని చెప్పారు. విఆర్‌ఎలతో అక్రమ డ్యూటీలు చేయిస్తున్నారని, ప్రమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఏళ్ల తరబడి నామినీలుగా కనిపిస్తున్న వారిని వీఆర్‌ఏలుగా గుర్తించడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పే స్కేలు అమలు చేయాలని, అటెండర్, నైట్ వాచ్మెన్ ప్రమోషన్ శాతాన్ని 70 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుంటే విజయవాడ కేంద్రంగా ధర్నాలకు సిద్ధమవుతామన్నారు. గురజాల మండల అధ్యక్షులు హిమాంవలి మాట్లాడుతూ తెలంగాణలో విఆర్‌ఎలకు పే స్కేల్ అమలు వల్ల రూ.20 వేలకుపైగా వేతనాల వస్తున్నాయని తెలిపారు. వెల్దుర్తి మండల అధ్యక్షులు పాపారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వీఆర్వో రికార్డ్ అసిస్టెంట్ అటెండర్, నైట్ వాచ్మెన్ పోస్టులను విఆర్‌ఎలతో భర్తీ చేయాలని, నోటిఫికేషన్ ఇచ్చి వీఆర్‌ఏలకు అన్యాయం చేయొద్దని కోరారు. కార్యక్రమంలో సైదా, నన్నేసాహెబ్, ఏడుకొండలు, దైవ సహాయం, సత్యవతి, రాజారావు, నారాయణ, శ్రీనివాస్, బుడి సాహెబ్, సతీష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద విఆర్‌ఎలు నిరసన

తెలిపి అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. సంఘం సత్తెనపల్లి డివిజన్ అధ్యక్షులు సంజీవరావు మాట్లాడారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, మండల అధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి మునాఫ్, బెల్లంకొండ మండల అధ్యక్షుడు సుందర్‌రావు, ఆంజనేయులు, రాజుపాలెం మండల అధ్యక్షుడు సిద్ధయ్య, సిఐటియు నాయకులు ఎం.హరిపోతురాజు, జె.రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మా డబ్బులు ఇప్పించండి

జిడిసిసి బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న సొసైటీ రైతులు

మంగళగిరి జీడిసిసి బ్యాంకు వద్ద సొసైటీ రైతులు ధర్నా..
అందుబాటులోకి రాని బ్రాంచ్ మేనేజర్..

ప్రజాశక్తి - మంగళగిరి

మా డబ్బులు మాకు ఇప్పించండి అని స్థానికి జిడిసిపి బ్యాంకు ఎదుట రైతులు సోమవారం ధర్నా చేపట్టారు. పిఎసిఎస్ సీఈఓగా పనిచేసిన రమేష్ బాబు ఫిక్స్‌డ్ డిపాజిట్లు పేరుతో రైతుల దగ్గర నుండి కోట్ల రూపాయలు కాజేసిన వైనం బయటపడటంతో సొసైటీ సభ్యులు, రైతులు ఆందోళనకు దిగారు. మంగళగిరి, కురగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఉన్న రైతులు, కురగల్లు, నీరుకొండ రైతులు ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రమేష్ బాబు మాటలు నమ్మి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లు తెలిపారు. అక్టోబర్ 10వ తేదీన రమేష్ బాబును సస్పెండ్ చేసిన తర్వాత తమకు అసలు విషయం తెలిసిందన్నారు. మంగళగిరి బ్రాంచ్ మేనేజర్ అన్ని వివరాలు చెబుతామని చెప్పి బ్యాంకుకు రాకుండా తప్పించుకుని తిరుగుతున్నారని తెలిపారు. బ్యాంక్ మేనేజర్ వచ్చి సమాధానం చెప్పేదాకా ధర్నా చేస్తామని హెచ్చరించారు. సీఈఓగా 2012 సంవత్సరం నుండి కురగల్లు పిఎసిఎస్ లో సీఈవోగా పనిచేశారని తెలిపారు. అప్పటినుండి కురగల్లు సొసైటీ పరిధిలో ఉన్న రైతులతో సంబంధాలు ఏర్పాటు చేసుకున్నారు. రైతులను నమ్మించి ఫిక్స్‌డ్ డిపాజిట్లు బ్యాంకుతో సంబంధం లేకుండా నకిలీ బాండ్లను సృష్టించి వారికి ఇచ్చినట్లుగా రైతులు తెలిపారు. అయితే సీఈఓ గా పనిచేస్తున్నంత సేపు వడ్డీ చెల్లిస్తూ ఉండడంతో అనుమానం రాలేదు. సస్పెండ్ చేసిన తర్వాత అనుమానం వచ్చి బ్యాంకు దగ్గర డిపాజిట్ బాండ్లను చూపించారు. బ్యాంక్ అధికారులు పరిశీలించి చూడగా నకిలీవని తెలిపారు. విచారణ కమిటీ వేసి నిజం తెలియడంతో అక్టోబర్ 30న సస్పెండ్ చేశారు. అప్పటినుండి రైతులు బ్యాంక్ చుట్టూ, పోలీసుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ తమ గోడు ఎవరు పట్టించుకోవడంలేదని వాపోయారు. అధికారులు, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పట్టించుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. కురగల్లు సొసైటీలో 104 బాండ్లతో ఏడు కోట్ల 55 లక్షల 45 వేల 437 రూపాయలు స్కామ్ చేసినట్లు లెక్కలు తేల్చారు. ఇంకా బయటికి రాని రైతులు చాలామంది ఉన్నారు.



బ్యాంకులో అధికారితో మాట్లాడుతున్న రైతులు, రైతులకు ఇచ్చిన నకిలీ బాండ్

నివాసితులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెదనందిపాడు

నల్లమడ వాగు కరకట్ట, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నివసిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు సోమవారం స్థానిక తహశీల్దార్‌ని కోరారు. బాధితులతో కలసి తహశీల్దార్ ఎస్.హేనాప్రియకు వినతిపత్రం అందజేశారు. రామారావు మాట్లాడుతూ నల్లమడ వాగు వద్ద 30 ఏళ్లుగా పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని తెలిపారు. కనీస వసతులు నీరు, విద్యుత్, రోడ్లు, మురుగు కాల్వలు లాంటి సౌకర్యాలు ఏమీ లేవని అన్నారు. వర్షం వస్తే ఇళ్లలోనికి నీరు చేరుతుందని, వరద వచ్చిన ప్రతిసారి వాగు పొంగి నీరు ఇళ్లలోనికి వచ్చి నిలిచిపోతున్నాయని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా , ఎంత మంది అధికారులు మారినా వీరి బాధలు తీరటం లేదని అన్నారు. అనేక సంవత్సరాలుగా సిపిఎం ఆధ్వర్యంలో వీరికి కనీస వసతులు ఏర్పాటు చేయాలని, ఆధార్, రేషన్ , ఆరోగ్యశ్రీ కార్డులు,ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని పోరాటాలు చేసిన ఫలితంగా, గత ప్రభుత్వంలో కొంతమందికి ఆధార్, రేషన్, ఆరోగ్యశ్రీ కార్డులు ఇచ్చారని తెలిపారు. కొంత మందికి 50 గజాల ఇళ్ల స్థలాలు కేటాయించినా, అక్కడ ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో తుమ్మ చెట్లతో ఆ స్థలం అడవిని తలపిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా, ఇప్పటి వరకు ఇళ్ల స్థలాలు కేటాయించలేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఇల్లు కట్టించి ఇస్తే అక్కడికి వెళ్తారా అని వీరిని అడగగా, అందుకు వారు అంగీకరించారని, అయినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని రామారావు కోరారు. ఈ ప్రాంతంలో పాముల భయం తీవ్రంగా ఉందని, ఇళ్లలోనికి వచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు .వీరికి భద్రత కరువైందని, మహిళలపై అత్యాచారాలు, హత్యలకు, పలువురు దుండగులు పాల్పడుతున్నారని అన్నారు. కొంతమందికి ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఆరోగ్యశ్రీ కార్డులు లేవని, ప్రతి ఒక్కరికి మంజూరు చేయాలని కోరారు. తొలుత తహశీల్దారు కార్యాలయం వద్ద బాధితులతో కలసి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర, అన్నలదాసు ఆశీర్వాదం, ఫణిదపు భువనేశ్వరి, నల్లమడ వాగు కట్టపై నివశిస్తున్న బాధితులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిరసన ప్రదర్శన చేస్తున్న పాశం రామారావు తదితరులు

మాట్లాడుతున్న కె.అజయ్‌కుమార్

ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పేదల భూములను కార్పొరేట్లకు అప్పగించేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని నూతక్కి గ్రామంలో లంక భూముల రైతులతో వారి సమస్యలపై సోమవారం సమావేశం నిర్వహించారు. సభకు నాయకులు వల్లూరు భారతి అధ్యక్షత వహించారు. అజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు పాస్ బుక్ లను జారీ చేయాలనీ, బ్యాంకు రుణాలు అందించాలని కోరారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ రైతు భరోసా కౌలు రైతులకు కూడా అందించాలని, ఒకేసారి అమౌంట్ మొత్తాన్ని జమ చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు మాట్లాడుతూ 27వ తేదీన సి సి ఎల్ ఏ వద్ద రైతులతో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం లంక భూముల పోరాట సాధన కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు . కార్యక్రమంలో నూతక్కి లంక భూముల రైతులు పాల్గొన్నారు.

జంగం సంఘీయుల భూములు లీజుకివ్వడం సరికాదు

ప్రజాశక్తి - తెనాలి

దాతల సహకారంతో ఆలయాలకు సమకూర్చిన భూములను లీజు పేరిట ఇతర సంస్థలకు అప్పజెప్పడం సరికాదని జంగం సంక్షేమ సంఘం నాయకులు సబ్ కలెక్టర్ సంజన సింహకు వినతిపత్రం సమర్పించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగలింగం ఆధ్వర్యంలో సమర్పించిన అర్జీలో సంఘీయులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. 1924 లో బసవ మందిరాన్ని నిర్మించి 6.04 ఎకరాల భూమిని, తోట నిమిత్తం కొంత భూమిని దాతలు ఇచ్చారని చెప్పారు. బిసి కాలనీఏర్పాటు సమయంలో 5.07 సెంట్లు భూమిని ప్రభుత్వం తీసుకుని డబ్బు చెల్లించిందని, వారి మీద వచ్చే కొద్దిపాటి ఆదాయం ఆలయానికి వినియోగిస్తున్నట్లు చెప్పారు. మిగిలిన ఎకరా భూమిని రాజకీయ ప్రలోభాలతో ఇతర సంస్థలకు లీజు పేరిట కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో పలువురు జంగం సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కమిషనర్ జె.రామ అప్పలనాయుడు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలి

జగ్గడిగుంటపాలెంలో నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని సిపిఎం నాయకులతో కలిసి పలువురు గ్రామస్తులు సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తెనాలి రూరల్ కార్యదర్శి ములకా శివ సాంబిరెడ్డి, రైతు సంఘం డివిజన్ నాయకులు తాటి వెంకటేశ్వర్లు, టి.శివ శంకర్, ఎడవల్లి శ్రీనివాసరావు, టి.హేమ సుందర్రావు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన తెనాలి రూరల్ సిఐ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా షేక్ నాయిబ్ రసూల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2007 బ్యాచ్‌కు చెందిన రసూల్ గతంలో ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో పనిచేశారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా ఐటి విభాగం నుంచి తెనాలి రూరల్ సిఐగా బదిలీపై వచ్చారు. రసూల్ మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలపై పోలీస్ నిఘా చర్యలు కట్టుదిట్టం చేస్తామని, శాంతి భద్రతల పరిరక్షణలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. బాధ్యతలు చేపట్టిన సిఐ ను రూరల్ ఎస్ఐ ఆనంద్, కొల్లిపర ఎస్ఐ కోటేశ్వరరావు, సిబ్బంది ఘనంగా ఆహ్వానించారు.

పాల్గొన్న చేనేత కార్మిక సంఘ నాయకులు, మాస్టర్ వీవర్స్

12 శాతం మజూరి పెంపుదల ఒప్పందం

డిసెంబర్ ఒకటో తేదీ నుండి అమలు

ప్రజాశక్తి - మంగళగిరి

చేనేత కార్మికులకు 12 శాతం మజూరి పెంపుదల ఒప్పందం ఏకాభిప్రాయంతో కుదిరిందని మీడియాకు సంగ నేతలు తెలిపారు. సోమవారం మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ హాలులో జరిగిన చర్చల్లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ పిల్లలమర్రి బాలకృష్ణ, మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జొన్నాదుల వర ప్రసాద్, మంగళగిరి వస్త్ర ఉత్పత్తి విక్రయదారుల అసోసియేషన్ అధ్యక్షులు కాసుల రవికుమార్, చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ప్రతినిధులు గుత్తికొండ ధనుంజయరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు. రామనాథం పూర్ణచంద్రరావు. కూరపాటి కోటేశ్వరరావులు మాట్లాడారు. రావెల శివసత్యనారాయణ, ఊట్ల పెద్ద సుబ్బారావు, పణిదపు వీరాస్వామి, నీలి నాగమల్లేశ్వరరావు, మునగాల వీరస్వామి, పొట్లాబత్తిని లక్ష్మణరావు, చిలుకోటి రంగారావు, మునగాల రమేష్, వంగర నాగేశ్వరరావు, గుంటి ప్రతాప్, దామర్ల శ్రీనివాసరావు, డోకుపర్తి రామారావు, గజవల్లి వెంకట కృష్ణారావు, జంజనం వెంకట సుబ్బారావు, భీమిశెట్టి బాల తేడేరు. ఈ దుర్గాప్రసాద్. కౌతవరపు వెంకటేశ్వరరావు, బత్తుల గిరి, దొడ్డి ఈశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అప్పారావు

రెండు సెంట్ల ఇళ్లస్థలం మంజూరుచేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని చినకాకాని గ్రామంలో ఇళ్లు లేని పేదలకు రెండు సెంట్లు స్థలం మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. సోమవారం ఆత్మకూరు గ్రామంలో ఇళ్ల స్థలాల కోసం మున్సిపల్ కమిషనర్‌కు అర్జీలు ఇచ్చిన పేదలకు రశీదులు ఇచ్చారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెబుతూ ఆచరణలో ఒక అడుగు కూడా ముందుకు వేయడం లేదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి ఇల్లు లేని పేదలకు స్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం గనుక ఇళ్లస్థలాలు ఇవ్వకపోతే భవిష్యత్తులో పేదలందరిని ఐక్యం చేసి ఇళ్ల స్థలం సాధించేవరకు ఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గండికోట బాబు వరప్రసాద్, గుర్రం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న కాలనీ మహిళలు

సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - కొల్లిపర

స్థానిక గుదిబండివారిపాలెం హౌసింగ్ కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సిపిఎం తెనాలి రూరల్ కార్యదర్శి ములకా శివ సాంబిరెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ సిద్ధార్థకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరాజు నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి - రొంపిచర్ల

భట్రాజు కార్పోరేషన్ ఛైర్మన్‌గా సరి కొండ వెంకటేశ్వర రాజు నియామకం పట్ల భట్రాజు సంఘం రాష్ట్ర కార్యదర్శి సరికొండ తిమ్మరాజు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. భట్రాజు కులంలో పేదలను, ఆర్థికంగా వెనుక బడిన వారిని గుర్తించి కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ మీద రుణాలు మంజూరు చేసి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి కషి చేయాలని కోరారు. వెంకటేశ్వర్లరాజు నియామకానికి సహకరించిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడికి, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు, మంత్రి లోకేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రన్నర్స్‌గా సెయింట్ ఆన్స్ హైస్కూలు, కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి - యడ్లపాడు

నంద్యాలలో ఈనెల 21, 22, తేదీలలో జరిగిన రీజనల్ స్పోర్ట్స్ కల్చరల్ ఫెస్ట్, ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ అండ్ డాన్స్ కాంపిటీషన్లో సెయింట్ ఆన్స్ హైస్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థినిలు త్రోబాల్, ఖోఖో, కబడ్డీ, విభాగాలలో రన్నర్స్‌గా నిలచి ప్రతిభను కనపరిచారు. ఇంటర్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు డాన్స్ కాంపిటీషన్లో మొదటి బహుమతిని సాధించి ముఖ్య అతిథి నంద్యాల ఎమ్మెల్యే మహమ్మద్ ఫరూక్ చేతుల మీదుగా బహు మతులను పొందారు. విజేతలైన విద్యార్థులను హై స్కూల్ హెచ్‌ఎం రోజాసిస్టర్ జూనియర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రీతి సిస్టర్ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు. మదర్ జ్ఞాన మేరి స్టార్‌సిస్టర్ శాంతసిస్టర్ పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - వెల్దుర్తి

గిరిజనుల అభివద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షులు ఎం.దారునాయక్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నేతృత్వంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చర్య లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో గిరిజ నుల పథకాలు రద్దుచేసి జగన్మోహన్ రెడ్డి గిరిజనులను చిన్న చూపు చూశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రాగానే విదేశీ విద్యా పథకాన్ని తిరిగి కొనసా గిస్తూ పది లక్షల నుండి 15 లక్షలకు పరిమితిని పెంచి కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 16/2023

Between

రేగుల బ్రహ్మేంద్ర కుమార్ ...వాది

V/s

బండారు అను ... ప్రతివాది

To

1. బండారు అను

D/o వీరాంజనేయులు

R/o Door No: 2-63 మేదరమెట్ల గ్రామం, కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా, ప్రస్తుతం నివాసం, సంగడిగుంట, లాంచెస్టర్ రోడ్డు, బోయపాటి వారి వీధి, గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా, గుంటూరు **D.M.C**

పై నంబరు దావాను వాది దావా పరిహారము పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాది అయిన మీకు ఇందును గూర్చి కోర్టు ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు దావాసమన్లు జారీ చేయవలసినదిగా శ్రీకోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 15-12-2025 వ తేది ఉదయం 10.30 ని:లకు పై కోర్టు వారు ఎదుట స్వయంగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి **ఇట్లు**

తేది : 22.11.2025 **ఎం.ప్రకాష్**

వాది తరుపు అడ్వకేట్

అద్దంకి,బాపట్ల జిల్లా

సెల్ నెంబరు : 99891 57463

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 97/2016

Between

దుడ్డు వెంకాయమ్మ మరియొకరు ...వాదులు

V/s

కూచిపూడి సంపూర్ణమ్మ వగైరాలు ... ప్రతివాదులు

To

1. చిలకడ మీనాక్షి W/o ఎలీషా (6వ ప్రతివాది)
2. లక్కెపోగు పవిత్ర కుమార్ S/o ఎలీషా (7వ ప్రతివాది)
3. లక్కెపోగు ఇషాక్ S/o ఎలీషా (8వ ప్రతివాది)

7,8 ప్రతివాదులు మైనర్లు అయినందున రిప్రజెంటెడ్ బై నెక్స్ట్ ఫ్రెండ్ మదర్ 6వ ప్రతివాది 6 to 8 ప్రతివాదులు R/o గోల్లపాడు గ్రామం, ముప్పాళ్ళ మండలం, పల్నాడు జిల్లా, సత్తెనపల్లి (డి.ఎం.సి)

పై నంబరు దావాను వాది దావా పరిహారము పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 6 to 8 ప్రతివాదులైన మీకు ఇందును గూర్చి కోర్టువారు ఎన్నిసార్లు దావా సమన్లు పంపిన ప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు జారీ చేయవలసినదిగా శ్రీకోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి యున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంత రములు ఉన్న యెడల 09-12-2025వ తేది ఉదయం 10.30 ని:లకు పై కోర్టు వారు ఎదుట స్వయంగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు//

అద్దంకి **ఇట్లు**

తేది : 22-11-2025 **పంచాగ్నుల రమేష్**

వాది తరుపు అడ్వకేట్

అద్దంకి,బాపట్ల జిల్లా

సెల్ నెంబరు : 99487 88290

గ్రామపంచాయతీ కార్యాలయం, ఈమని

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 56/2025 **తేది : 20-11-2025**

గుంటూరుజిల్లా, దుగ్గిరాల మండలం, ఈమని గ్రామపంచాయతీకి ఈ దిగువ షెడ్యూలులో చూపిన వస్తువులు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ ది. 28-11-2025వ తేదీ మధ్యాహ్నం 3-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తుచెల్లించిన రశీదును జతపరిచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణం తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరాలు ఈ కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

వ.నెం.	సరఫరా వివరము	ధరావత్తు
01.	గ్రామపంచాయితీకి అవసరమగు బెంచీలు సరఫరా చేయుట	రూ.500

నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.

స్థలం : ఈమని

తేది : 20-11-2025

శ్రీ అయితపు రామకుమార్

పంచాయతీ కార్యదర్శి, ఈమని గ్రామపంచాయతీ

నేడు జలాల్పురంలో ఎమ్మెల్యే పర్యటన

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని జలాల్పురం గ్రామంలో మంగళవారం పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటిస్తారని మండల టిడిపి అధ్యక్షులు ఏ. బ్రహ్మయ్య, గ్రామ టిడిపి అధ్యక్షులు గోపి తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పర్యటిస్తారని తెలిపారు. గ్రామ పంచా యతీ కార్యాలయం వద్ద అర్జీలు స్వీకరిస్తారన్నారు.

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE-CUM-VIII ADDL CHIEF JUDICIAL MAGISTRATE, RANGA REDDY, AT CHEVELLA

I.A. No. 758 of 2025

In

O.S. No. 349 OF 2025

BETWEEN:

Dr. Pratap Chandra Rath ...Petitioner/Plaintiffs

AND

1. M. Divya Krupa, D/o. Mak Danam,
2. MAK Danam, S/o. Unknown, Both R/o. 4th lane, Vidhya Nagar, Guntur, AP. And also at Flat No. 107, Janapriya Apartments, Umanagar, Kundanbhag, Sec-bad-500016.
3. Madhuvada Srinivas Goud,
4. Ammireddy Vineeth Reddy,
5. Kuchi Shishir Chandra Sharma

...Respondents/Defendants

To,

1. M. Divya Krupa, D/o. Mak Danam, aged about 42 years, Occ: Unknown,
2. MAK Danam, S/o. Unknown, Aged about 80 years, Occ: Unknown, Both r/o. 4th lane, Vidhya Nagar, Guntur, AP. And also at Flat No. 107, Janapriya Apartments, Umanagar, Kundanbhag, Sec-bad-500016.

Whereas the above-named Plaintiff have filed the above case for Perpetual Injunction to restrain the defendants and their agents from interfering in Plaintiff's property, i.e., All the agricultural land in Sy. No. 197, Plot No. 4, admeasuring Ac.0.9.4 Gts situated in Pedda Mangalaram Village and Grampanchyat, Moinabad Mandal, Ranga Reddy District. The I.A. vide No. 758 of 2025 in O.S. No. 349 of 2025 is posted to **16.12.2025** for the appearance of Respondents No. 1 & 2/Defendant No. 1 & 2 M. Divya Krupa and MAK Danam. If you fail to appear either in person or through an advocate on the above-mentioned date and time at 10:30 am before the Hon'ble Court and the matter will be heard and decided by Ex parte.

By order of the Court.

E Venkata Siddhartha.

Counsels for the Plaintiffs

Office at # Plot No.G2, 5th floor, Road No. 1, Jubilee Hills, Hyd-500033.

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఫర్ ఎక్సైజ్ వారి కోర్టులో

ఒ.యస్.నెం.1267/2024

మరియు ఐ.ఎ.నెం. 673/2024

బిట్వీన్:

కొరిటాల సాంబశివ రావు .... వాది(పిటీషనరు)

మరియు

యేటిగడ్డ నరసింహా రెడ్డి వగైరాలు ....ప్రతివాదులు (రెస్పాండెంట్లు)

టు,

D-2(R-2): కొరివి రాజకుమార్, తండ్రి. పెద జక్రయ్య, నివాసం. డోర్ నెం.26-47-199/ఎ, నల్లకుంట, గుంటూరు,

D-3(R-3): అల్లూరి వెంకట సుమన్, తండ్రి.లేటు శంకర రావు, నివాసం.ఫ్లాటు నెం.12,కమలేష్ రోజ్ గార్డెన్, జె.కె.సి. కాలేజీ రోడ్డు, గుంటూరు.

పై నెంబరు దావాలో 2&3 వప్రతివాదులు మరియు ఐ.ఎ.నెం.673/2024 ఇన్ ఒ.యస్.నెం.1267/2024 పిటీషనులో 2&3 రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపించి నను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు/నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:05-12-2025 కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:05-12-2025

కె.దుర్గాప్రసాద్,

వాది(పిటీషనరు) తరపు అడ్వకేట్,

గుంటూరు.

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE-CUM-VIII ADDL CHIEF JUDICIAL MAGISTRATE, RANGA REDDY, AT CHEVELLA

I.A. No. 759 of 2025

In

O.S. No. 349 OF 2025

BETWEEN:

Dr. Pratap Chandra Rath ...Petitioner/Plaintiffs

AND

1. M. Divya Krupa, D/o. Mak Danam,
2. MAK Danam, S/o. Unknown, Both r/o. 4th lane, Vidhya Nagar, Guntur, AP. And also at Flat No. 107, Janapriya Apartments, Umanagar, Kundanbhag, Sec-bad-500016.
3. Madhuvada Srinivas Goud,
4. Ammireddy Vineeth Reddy,
5. Kuchi Shishir Chandra Sharma

...Respondents/Defendants

To,

1. M. Divya Krupa, D/o. Mak Danam, aged about 42 years, Occ: Unknown,
2. MAK Danam, S/o. Unknown, Aged about 80 years, Occ: Unknown, Both r/o. 4th lane, Vidhya Nagar, Guntur, AP. And also at Flat No. 107, Janapriya Apartments, Umanagar, Kundanbhag, Sec-bad-500016.

Whereas the above-named Plaintiff have filed the above case for Perpetual Injunction to restrain the defendants and their agents from interfering in Plaintiff's property, i.e., All the agricultural land in Sy. No. 197, Plot No.4, admeasuring Ac.0.9.4 Gts situated in Pedda Mangalaram Village and Grampanchyat, Moinabad Mandal, Ranga Reddy District The I.A. vide No. 759 of 2025 in O.S. No. 349 of 2025 is posted to 16.12.2025 for the appearance of Respondents No. 1 & 2/Defendant No. 1 & 2 M. Divya Krupa and MAK Danam. If you fail to appear either in person or through an advocate on the above-mentioned date and time at 10:30 am before the Hon'ble Court and the matter will be heard and decided by Ex parte.

By order of the Court.

E Venkata Siddhartha

Counsels for the Plaintiffs

Office at # Plot No.G2, 5th floor, Road No. 1, Jubilee Hills, Hyd-500033.

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE-CUM-VIII ADDL CHIEF JUDICIAL MAGISTRATE, RANGA REDDY, AT CHEVELLA

I.A. No. 760 of 2025

IN

O.S. No. 349 OF 2025

BETWEEN:

Dr. Pratap Chandra Rath ...Petitioner/Plaintiffs

AND

1. M. Divya Krupa, D/o. Mak Danam,
2. MAK Danam, S/o. Unknown, Both r/o. 4th lane, Vidhya Nagar, Guntur, AP. And also at Flat No. 107, Janapriya Apartments, Umanagar, Kundanbhag, Sec-bad-500016.
3. Madhuvada Srinivas Goud,
4. Ammireddy Vineeth Reddy,
5. Kuchi Shishir Chandra Sharma

...Respondents/Defendants

To,

1. M. Divya Krupa, D/o. Mak Danam, aged about 42 years, Occ: Unknown,
2. MAK Danam, S/o. Unknown, Aged about 80 years, Occ: Unknown, Both r/o. 4th lane, Vidhya Nagar, Guntur, AP. And also at Flat No. 107, Janapriya Apartments, Umanagar, Kundanbhag, Sec-bad-500016.

Whereas the above-named Plaintiff have filed the above case for Perpetual Injunction to restrain the defendants and their agents from interfering in Plaintiff's property, i.e., All the agricultural land in Sy. No. 197, Plot No. 4, admeasuring Ac.0.9.4 Gts situated in Pedda Mangalaram Village and Grampanchyat, Moinabad Mandal, Ranga Reddy District. The I.A. vide No. 760 of 2025 in O.S. No. 349 of 2025 is posted to **16.12.2025** for the appearance of Respondents No. 1 & 2/Defendant No. 1 & 2 M. Divya Krupa and MAK Danam. If you fail to appear either in person or through an advocate on the above-mentioned date and time at **10:30** am before the Hon'ble Court and the matter will be heard and decided by Ex parte.

By order of the Court.

E Venkata Siddhartha

Counsels for the Plaintiffs

Office at # Plot No.G2, 5th floor, Road No. 1, Jubilee Hills, Hyd-500033.

IN THE COURT OF PRL CIVIL JUDGE (SENIOR DIVISION): BAPATLA

S.O.P.NO.88/2025

Between:

Potti Lakshmi ...Petitioner

Vs

1. The Branch Manager, L.I.C Of India, Bapatla.
2. Cheedella Srinivasa Rao
3. Kunisetty Venkata Sai Prasad

... Resondents

పై నెంబర్ పిటిషనులో పిటిషనరు వారసత్వ సర్టిఫికేట్ నిమిత్తం పిటిషన్ దాఖాలు వేసియున్నారు. అట్టి వారసత్వ సర్టిఫికేట్ పిటిషనరు అయిన పొట్టి లక్ష్మి గారికి, ధృవీకరించుటకు ఎవరికైననూ అభ్యంతరం ఉన్నచో ది.16-12-2025 వ తేదిన మీరు గాని, మీ తరుపు న్యాయవాది గారి ద్వారా గాని శ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు వారి ఎదుట ఉ॥ గం॥ 10:30 ని॥లకు హాజరై తమ ఆక్షేపణలను తెలియజేయగలరు లేనిచో శ్రీ కోర్టువార్లు తమ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్ట్‌వారి ఉత్తర్వులతో)

వాయిదా తేదీ :16-12-2025

ఇట్లు

పులిపాక రఘురాం,

ఊసా కృష్ణయ్య,

ఇమ్మడిశెట్టి యల్లమందరావు,

శీలం సాయి కిరణ్,

న్యాయవాదులు, బాపట్ల.

దావా సమన్లు

మహారాజశ్రీ తెనాలి 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఒ.యస్.నెం.390/2019

బిట్వీన్:

పోతన లక్ష్మీ తిరుపతమ్మ ....వాది.

మరియు

చావలి వలేశ్వర రావు (డైడ్) వగైరాలు ....ప్రతివాదులు

టు,

3వ ప్రతివాది : మంగళగిరి లావణ్య,భర్త.శ్రీనివాస్, నివాసం.శివాలయం వీధి,చావలి గ్రామం, వేమూరి మండలం, గుంటూరు జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాలో 3వప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:25-11-2025 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:25-11-2025

పరిశా రవీంద్ర బాబు,

వాది తరపు అడ్వకేట్,

తెనాలి, గుంటూరు జిల్లా.

సెల్:9848356442

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) NARASARAOPET

I A; 60/2024 in OS No; 18/2024

బిట్వీన్ :

రంగావజ్జుల కోటేశ్వరరావు ... పిటిషనర్/ప్లయింటిఫ్

And

1) కె. శత్రుఘ్నుడు,
2) కె. లక్ష్మణరావు,
3) మురికిపూడి శేష పద్మజ D/o పూర్ణచంద్రరావు, 48 సంవత్సరాలు, హిందువు R/o కృష్ణనగర్, గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా.
4) కె.చంద్రశేఖరరావు ...రెస్పాండెంట్/డిఫెండెంట్స్

పై నెంబరు. I.A 60/2024 లో 3వ రెస్పాండెంట్ కు శ్రీ కోర్టు వారి నుండి అనేక పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనని కారణంగా ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసు నిమిత్తం ది. 10-12-2025 న వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా తేదీన ఉదయం 10-30 ని.లకు పైకోర్టువారి ఎదుట మీరు స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందు మూలంగా తెలియజేయండమైనది.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

వాయిదా ది.10-12-2025

ఇట్లు.

కె.బుచ్చిదంతాచారి,

అరండల్ పేట, నరసరావుపేట.

నినాదాలు చేస్తున్న కార్మికులు

356వ రోజుకు చేరిన సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 356 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను కార్మికనాయకుడు కె.స్టీవెన్, బిజిలంకయ్య, వై.సాంబశివరావు, తుపాకులనాగేశ్వరావు ప్రారంభించారు. దీక్షల్లో షేక్ జానీభి, వై.రమాదేవి, ఈ శారమ్మ, టి.దుర్గాభవాని, డి.నాగమల్లేశ్వరి కూర్చున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులకు రావలసిన నష్టపరిహారం, ఫ్యాక్టరీ భూముల విలువలో 5% కూడలేదని, రాజధాని అభివృద్ధి మూలంగా ఫ్యాక్టరీ భూములు రోజు రోజుకు విలువ పెరుగుతోందని, ప్రభుత్వం తలుచుకుంటే వెంటనే పరిష్కారం అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, షేక్ బాషా, డి.నాగేశ్వరావు, ఎం.గురవయ్య, మహిళలు వి.లక్ష్మీ, వెంకటరత్నం, శివకుమారి, రిబ్కా, సువర్ణ, శారదా, మార్థమ్మ, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

కళా సేవకు సత్కారం

ప్రజాశక్తి- తాడేపల్లి

విజయవాడతుమ్మలపల్లిజి

కళాక్షేత్రం లో జరిగిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాలలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీ షా చేతులమీదగా ఉండవల్లికి చెందిన, ప్రజానాట్య మండలి కళాకారుడు జొన్నా రామలింగేశ్వరరావు ఇటీవల సత్కారం అందుకున్నారు. రచయితగా నేషనల్ అవార్డు, నటుడిగా నంది అవార్డ్, జాతీయ స్థాయి చిన్నసినిమా పోటీలలో ఉత్తమనటుడిగా, ఉత్తమ దర్శకుడిగా, ఉత్తమ హావభావాలకు క్రొత్త అవార్డ్ నాందికర్తగా, కళారంగంలో చేసినసేవలకు జన్నా రామలింగేశ్వరరావును సత్కరించారు. ఈ సందర్భంగా పలు రు కళాభిమానులు తమ అభినందనలు తెలిపారు.

ఇంటింటికి తిరిగి రైతులకు అవగాహన

ప్రజాశక్తి - దుగ్గిరాల

క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు తెలుసుకుని సాగును లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం అధికారులు ప్రజా ప్రతినిధులు మండలంలోని చిలువూరు పెనుమూలి గ్రామంలో రైతుల ఇళ్లకు వెళ్లి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ తెనాలి ఇన్‌చార్జ్ సహాయ సంచాలకులు ఆర్ విజయ్ బాబు రైతులకు అనేక సలహాలు సూచనలు చేశారు. సాగులో వారు ఎదుర్కొంటున్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొస్తుందని రైతులు ఎప్పటికప్పుడు కొత్త విధానాలు అవలంబించి మేలైన యాజమాన్య పద్ధతులు అనుసరిస్తూ సాగును లాభసాటిగా మార్చుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తోటకూర సీతారామయ్య కొరిటాల భాస్కరరావు వ్యవసాయ రెవిన్యూ మార్కెటింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్స్ విద్యార్థులకు చక్కని వేదికలు

ప్రజాశక్తి - చేబ్రోలు

శాస్త్ర-సాంకేతిక రంగాలలో విద్యార్థులు రాణించేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్స్ వేదికలుగా ఉపయోగపడతాయి అని స్థానిక మండల విద్యాశాఖ అధికారి - 2 సుబ్బారావు అన్నారు . 3 రోజుల జిల్లా స్థాయి అటల్ టింకరింగ్ , శిక్షణ తరగతులు సోమవారం నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా మెదలయ్యాయని ప్రధాన ఉపాధ్యాయులు, అటల్ ఇన్‌చార్జి ఉపాధ్యాయుల ఎం.ఏడుకొండలు తెలిపారు .జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్ మీరా అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి ఆర్.సుబ్బారావు మాట్లాడారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో విద్యార్థులు రాణించేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్స్ చక్కని వేదికలుగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా స్టేట్ నోడల్ ఆఫీసర్ మాధవిలత మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పదకొండు పాఠశాలల నుండి ప్రధానోపాధ్యాయులు మరియు అటల్ ల్యాబ్స్ ఇన్‌చార్జి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ద్వారకానగర్‌లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

విజ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో ద్వారకానగర్‌లో ప్రత్యేక శిబిరం సోమవారం ప్రారంభమైంది. శిబిరాన్ని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ప్రగడ రాజశేఖర్ ప్రారంభించారు. వారం రోజులపాటు నిర్వహించనున్న ఈ శిబిరంలో సామాజిక సేవా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, విద్యా ప్రచారం కార్యక్రమాలు చేపడతామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోపిచాత సురేష్ బాబు తెలిపారు. శిబిరం మొదటి రోజున మహిళా విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ద్వారకానగర్ సచివాలయం వార్డు వెల్ఫేర్ సెక్రెటరీ ఎస్. సుమలత, సచివాలయం అడ్మిన్ సెక్రటరీ భాను ప్రకాష్ కళాశాల కరస్పాండెంట్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి మహిళా విద్యను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ గంజి లక్ష్మీ, ప్రోగ్రాం అధికారులు గోపిచాత సురేష్ బాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

వరిపంటను పరిశీలించిన ఎమ్మెల్యే నరేంద్రకుమార్

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు పట్టణ శివారులోని పంట పొలంలో వరి పైరును స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సంగం డెయిరి అంటే పాడి పరిశ్రమ ఒక్కటే కాదని రైతులకు కావలసిన విత్తనాలను అందించే విధంగా కృషి చేయడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. నూతనంగా సంగం డెయిరి ఆధ్వర్యంలో ఎస్ఎస్ఆర్-4 అర్జున్ అనే వరి వంగడాన్ని రైతులకు అందించా మనీ ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలోని టమోటా రైతుల కోసం రుద్ర పేరుతో టమాటో వంగడాన్ని రైతులకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంగం డెయిరి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతును రాజును చేసేందుకే 'రైతన్నా మీకోసం'

ప్రజాశక్తి - చేబ్రోలు

సోమవారం మండలంలోని నారాకోడూరు గ్రామంలో రైతన్నా ! మీకోసం కార్యక్రమం పంచ క్షేత్రాల కరపత్రికను సర్పంచ్ వెలగా సాంబశివరావు వ్యవసాయ అధికారులు రైతులు కలిసి విడుదల చేశారు . వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి, గ్రామ సర్పంచ్ వెలగా సాంబశివరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పరిపుష్టం చేయటం, రైతులను రాజులు చేసేందుకు చంద్రబాబు ఐదు సూత్రాలను పెట్టారన్నారు. ఈ నెల 24 నుంచి 29 వరకు వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలు కలిసి గ్రామాల్లో ప్రత్యక్షంగా ప్రతి రైతుని కలిసి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర ఏ 2047 కి అనుగుణంగా ప్రగతి పథంలో వ్యవసాయ రంగాన్ని ముందుకు నడిపించి దాని అనుబంధ రంగాల్లో వఅద్ధిరేటు సాధించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళు తుందని పేర్కొన్నారు . గత ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ రైతులకు రద్దు చేసిన సబ్సిడీని ప్రస్తుత ప్రభుత్వం పునరుద్ధరించిందన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

రైతులను రాజులను చేసేందుకు ఐదు విధానాలు

రైతన్న మీకోసం కరపత్రాలు ఆవిష్కరణ చేసిన వ్యవసాయ శాఖ అధికారులు. వేజెండ్ల గ్రామంలో జిల్లా డిపిఎం రాజకుమారి రైతన్న మీకోసం కార్యక్రమ భాగంగా మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలలో రైతులను రాజులు చేసేందుకు చంద్రబాబు నీటి భద్రత, డిమాండ్ఆధారిత పంటలు, అగ్రిటెక్, ప్రభుత్వం నుంచి మద్దతు ధర, పెట్టుబడులు పరిశ్రమలు, పాడి రైతులకు అండ, అనే ఐదు సూత్రాలను పెట్టారు అన్నారు. పొన్నూరు ఏడిఏ, వి.రామ కోటేశ్వరి మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, జి మోహన్, శిరీష, ఎన్ఎఫ్ ఎ, వీరలక్ష్మి , ఐ సి ఆర్ పి, శ్యామల గారు, రాణమ్మ, దీవెన, వేజెండ్ల తెలుగుదేశం పార్టీ నాయకులు గవిని రవీంద్రబాబు, దానబోయిన శ్రీనివాసరావు, ముప్పని శ్రీనివాసరావు, పార్టీ నాయకులు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

కెల్‌యు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

కెఎల్ యూనివర్సిటీలో ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ క్యూ ఎన్ ఎక్స్‌తో కలిసి అధ్యాపకులు, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణనిచ్చేందుకు శిక్షణా శిబిరాన్ని సోమవారం వైస్ చాన్సులర్ డాక్టర్ ఎన్.వెంకట్ రామ్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూ ఎన్ ఎక్స్ అనే సాఫ్ట్ వేర్ కంపెనీ 1980లో కెనడియన్ కంపెనీ క్వాంటం సాఫ్ట్ వేర్ సిస్టమ్స్ స్థాపించిందని అన్నారు. తరువాత దీనిని క్యూ ఎన్ ఎక్స్ సాఫ్ట్ వేర్ సిస్టమ్స్ అని పేరు మార్చారని అన్నారు. డెవలపర్లు క్లిష్టమైన అప్లికేషన్‌ల కోసం నియంత్రణ అవసరాలను తీర్చడంలో సహాయపడే లక్షణాలతో మాడ్యులారిటీ ఆర్కిటెక్చర్ మాడ్యులర్, డెవలపర్లు వారికి అవసరమైన భాగాలను మాత్రమే ఉపయోగించు కోవడానికి అనుమతిస్తుందన్నారు. ఇది స్కేలబుల్, అధిక-పనితీరు గల వ్యవస్థలను సృష్టించడానికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. క్యూ ఎన్ ఎక్స్ భారతదేశంలోని వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాలతో సహకరించడానికి ఒక చొరవను తీసుకుందన్నారు. తొలి అడుగులో భాగంగా క్యూ ఎన్ ఎక్స్ వరుస ఆన్‌లైన్ ప్రోగ్రామ్‌ల తర్వాత, రాత పరీక్ష, ఇంటర్వ్యూ తర్వాత, ఆంధ్రప్రదేశ్‌లోని 19 కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో కలిపి మొత్తం 58 మంది అధ్యాపకుల సమూహాన్ని ఎంపిక చేసింది, వీరిలో 7 మంది అధ్యాపకులు కెఎల్ విశ్వవిద్యాలయానికి చెందినవారన్నారు. 2025 నవంబర్ 24న, కెఎల్ విశ్వవిద్యాలయం యొక్క క్యూ ఎన్ ఎక్స్ కేంద్రంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభమైంది, దీనిలో అధ్యాపకులకు ఒక వారం పాటు ఆటోమోటివ్, ఏరోస్పేస్ అప్లికేషన్‌ల కోసం రియల్ టైమ్ ఎంబెడెడ్ సిస్టమ్‌లకు సంబంధించిన క్యూ ఎన్ ఎక్స్ యొక్క సాఫ్ట్‌వేర్‌పై చేతులు ఇవ్వబడుతున్నాయి, ఆ తర్వాత ఈ అధ్యాపకులు తదుపరి 1.5 నెలల పాటు స్వీయ-పేస్ట్ మోడ్‌లో చేయాల్సిన క్యూరేటెడ్ ప్రాజెక్ట్ పనిని నిర్వహిస్తారు, ఇది ఈ ఎఫ్ డిపి చివరి నాటికి క్యూ ఎన్ ఎక్స్‌లో సర్టిఫికేషన్ పొందడానికి వారికి సహాయపడుతుంది. కార్యక్రమాన్ని ప్రారంభించిన కెఎల్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ వెంకట్రామ్ మాట్లాడుతూ అధ్యాపకుల నైపుణ్యాలను పెంపొందించ డానికి, విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడానికి ఇటువంటి ఎఫ్‌డిపిలు, కేంద్రాల ప్రాముఖ్యత మరియు ఆవశ్యకతను నొక్కి చెప్పారు. డీన్ డాక్టర్ ఎ శ్రీనాథ్, ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి కెఎల్ విశ్వవిద్యాలయాన్ని ఎంచుకున్నందుకు క్యూఎన్ఎక్స్, పిఐ స్పేర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

వైస్ ఛాన్సులర్ డాక్టర్ ఎన్.వెంకట్ రామ్

సాంస్కృతిక పురస్కారం అందుకున్న గాదె నాగభూషణం

ప్రజాశక్తి- తాడేపల్లి

ఎన్టీఆర్ జిల్లా ప్రభుత్వ అధికారులు ఆధ్వర్యంలో, మల్లెతీగసాహిత్యసేవాసంస్థ నేతృత్వంలో, విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాలలో గుంటూరు జిల్లా నుండి ఉండవల్లి గ్రామానికి చెందిన రంగస్థల, రేడియో, టివి, సినీనటుడు,రచయిత, దర్శకుడు గాదె నాగభూషణంను కలెక్టర్ లక్ష్మీషా సత్కరించారు. పురస్కారం అందుకున్న నాగభూషణంను ఉండవల్లి గ్రామ ప్రజలు, కళారంగంలోని ప్రముఖులు అభినందించారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న అధికారులు

ఉద్యానవన పంటలకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - కొల్లిపర

మండలంలోని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి రైతులకు అనేక సూచనలుసలహాలు ఇచ్చారు. ప్రతి మంగళ, బుధవారాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సేవలో మన మంచి ప్రభుత్వం అని కరపత్రాన్ని రైతులతో కలిసి మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రారంభించారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న బాలికలు

బాల్య వివాహాలు చేయడం నేరం

ప్రజాశక్తి - తాడికొండ

బాల్య వివాహాలు చేయడం నేరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.కృష్ణకుమారి అన్నారు. సోమవారం తాడికొండలోని సత్యసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కిశోర బాలికలకు ఈ మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోరబాలికలకు బాల్యవివాహాలు వలన వచ్చే అనర్ధాలను వివరించారు. శారీరక ఎదుగుదల కోసం పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆపదలో ఉన్న బాలలకు తక్షణ సహాయం కొరకు 1098, 100, 1120 టోల్ ఫ్రీ సెంటర్లుకు ఫోన్ చెయ్యాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్రావు,, అంగనవాడీ కార్యకర్తలు సి.విజయలక్ష్మి, షేక్ నూర్జహాన్, షేక్‌మహారబీన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి పాలపర్రు నరసింహా ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు కోరారు. ఆదివారం తెనాలిలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సంబరాలలో పెదనందిపాడు మండలం పాలపర్రు గ్రామ శ్రీ నరసింహ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. రమేష్ బాబు,జంపని రామారావులు సోమవారం పాఠశాలలో బహుమతులు అందించి సత్కరించారు. హెచ్ఎం ముద్దన శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

గ్రీవెన్స్ అర్జీలపై స్పందించండి : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా పోలీస్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సోమవారం అధికారులు ప్రజల నుంచి విజ్ఞాపనలు స్వీకరించారు. అదనపు ఎస్‌పి జి.వి.రమణమూర్తి ఈ సందర్భంగా మాట్లా డుతూ ప్రజల ఫిర్యాదులు స్వీకరించి, సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. త్వరితగతిన స్పందించి, నిర్ణీత గడువులోగా చట్ట పరమైన పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు పలువురు కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక వివాదాలు, ఇతర పలు వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను అధికారులకు అందచేశారు. డిఎస్‌పి మధుసూదనరావు స్వయంగా బాధితుల వద్దకు వెళ్ళి వారి అర్జీలు స్వీకరించి, వారి ఫిర్యాదులు పరిష్కారానికి ప్రత్యేక దృష్టిసారిస్తామని తెలిపారు. డిఎస్‌పిలు శ్రీనివాసరెడ్డి, బెల్లం శ్రీనివాసరావు, సిఐ బిలాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం పుస్తకాన్ని మాణిక్యవరప్రసాద్, లక్ష్మణరావు తదితరులు

భారత రాజ్యాంగం ఉన్నతమైంది

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ దేశాల్లో భారతదేశ రాజ్యాంగం ఉన్నతమైనది అని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. సోమవారం ఐదు గంటలకు బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాషువా పూలే పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో బాలల కోసం రాజ్యాంగ ప్రవేశిక పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. కవి, జర్నలిస్టు బి.విల్సన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కెఎస్ లక్ష్మణరావు రచించిన వాళ్ల కోసం రాజ్యాంగ ప్రవేశిక పుస్తకాన్ని అతిథులతో కలిసి మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ పొరుగు దేశాల్లో సామాజిక రాజకీయ కల్లోలాలు చూస్తుంటే భారతదేశ రాజ్యాంగం విలువ అర్థమవుతుందని అన్నారు. మన దేశంతోపాటు స్వాతంత్రం వచ్చిన దేశాలన్నీ రాజుల నియంతత్వాల పరిపాలనలో సాగుతున్నాయని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ భారతదేశ రాజ్యాంగం దేశాన్ని ప్రజాస్వామ్యంగా ఉంచుతుందని అన్నారు. జనచైతన్య నివేదిక అధ్యక్షులు వల్లరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు కావస్తున్నా మన దేశం అభివృద్ధి కాకపోవడానికి కారణాలను విద్యార్థులు యువత అధ్యయనం చేయాలని కోరారు. ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డిప్యూటీ తాసిల్దార్ పీవీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలకు ఎక్కువ హక్కులు వచ్చింది భారత రాజ్యాంగం అని అందు కారణమైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఎనలేనిదన్నారు. ఈకార్యక్రమంలో వీసీకే పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కైలా గయ సుధ, రాష్ట్ర నాయకులు చిప్పి భాష, దళిత బహుజన మహాసభ కేంద్ర కమిటీ కార్యదర్శి జి.ఆర్.భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

సిఐటియు జిల్లా నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బి.లక్ష్మణరావు, డి.లక్ష్మీనారాయణ - మహాసభలో పలు తీర్మానాలు ఆమోదం

ప్రజాశక్తి- తాడేపల్లి

బొల్లిపల్లి లక్ష్మణరావు

దండా లక్ష్మీనారాయణ

సిఐటియు గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బొల్లిపల్లి లక్ష్మణరావు, దండ లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 16 మంది ఆఫీస్ బేరర్స్‌గా, మొత్తం 76 మందితో జిల్లా కమిటీ ని తాడేపల్లిలో ఆదివారం జరిగిన సిఐటియు 11వ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహాసభ పలు తీర్మానాలను ఆమోదించింది. ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వేము ల దుర్గారావు తీర్మానం ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించి తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, కార్మికులు ఉద్యోగులు పై పెంచిన పనిగంటలు తగ్గించాలని, కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన 13 గంటల పని దినం తీర్మానం రద్దు చేయాలని, 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని, మహిళలకు రాత్రిపూట డ్యూటీలు రద్దు చేయాలని ఎస్ఎస్ చంగయ్య, బి ముత్యాలరావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిన చట్టాన్ని రద్దు చేయాలని, పార్లమెంట్లో మద్దతిచ్చిన వైసిపి, టిడిపి వైఖరిని ఖండించాలని ఎం భాగ్యరాజ్ మరో తీర్మానం ప్రవేశపెట్టారు. లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ వామపక్ష ఎంపీలు పనితీరును అభినందిస్తూ మరో తీర్మానం ప్రవేశపెట్టారు. కార్మికులు, ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు పై వేధింపులాపాలని ఏం బాలాజీ తీర్మానం ప్రవేశపెట్టారు. రాజధాని ప్రాంతంలో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సిఐటియు రాజధాని అధ్యక్షులు ఎం రవి తీర్మానం ప్రవేశపెట్టారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెండింగ్ క్లెయిమ్ లు పరిష్కరించాలని, బోర్డు నిధులను ప్రభుత్వం వాడుకో రాదని, స్కీం వర్కర్లకు వర్కర్లకు వేతనాలు పెంచాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 21 రద్దు చేయాలని, ఆటో డ్రైవర్ల అందరికీ ప్రభుత్వం రూ.25000 ఇవ్వాలని, ప్రైవేటు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కార్మికులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, కార్మికులకు పిఆర్సీ చెల్లించాలని, కనీస వేతనం రూ26000 ఇవ్వాలని, పంచాయతీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని, ఆశ లక్ష్మి, ఎన్ శివాజీ, బుజ్జి బాబు, పి శ్రీనివాసరావు, నాగ బ్రహ్మచారి, చింతల శ్రీనివాసరావు తదితరులు ప్రవేశపెట్టిన తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 290 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రతీ అర్జీ నమోదు కావాల్సిందేనని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పి.జి.ఆర్.ఎస్‌లో భాగంగా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలితో కలసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి సోమవారం కలెక్టరేట్‌లో అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా 290 అర్జీలు అందాయి.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

మానసిక వికలాంగురాలికి పింఛను మంజూరు చేయాలి

పూర్తిగా మానసిక, శారీరక వికలాంగురాలైన 12 ఏళ్ల తన కుమార్తె బి.కృష్ణవేణికి పెన్షన్ మంజూరు చేయాలని పట్టి చెరుకూరు మండలం చమళ్ళమూడి గ్రామానికి చెందిన సుధారాణి గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. పెన్షన్ కోసం పలుమార్లు దరఖాస్తున్నా చేసినా మంజూరు కాలేదని తెలిపారు. గతంలో రేషన్ కార్డు లేదని ఆపారని, రేషన్ కార్డు వచ్చాక, హౌస్ హోల్డ్ మ్యాపింగ్ కాలేదని మంజూరు చేయలేదన్నారు. ప్రత్యేక కేసుగా పరిగణించి పెన్షన్ ఇవ్వాలని గతంలో కలెక్టర్ జిల్లా అధికారులకు చెప్పినా మంజూరు కావట్లేదని ఆమె వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.

బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి..

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా, రాష్ట్ర ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కుల గణన జరిపించాలని డిమాండ్ చేస్తూ కోరుతూ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్‌రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానమైన బీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు, ఎబిసిడిలుగా వర్గీకరించి చట్టబద్ధంగా అమలు జరపాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల వాగ్దానం అయిన చట్టసభలలో, 34 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు అమలు జరపాలన్నా ముందుగా కులగణన జరపాల్సి ఉంటున్నారు. కులగణనను కూడా న్యాయస్థానాలు కోరుతున్నట్లు డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన ఎంపరికల్ డేటా సేకరించేలా సమగ్రంగా జరిపించాలన్నారు. ఏపి సామాజిక వర్గాలు ఎవరెంత మంది ఉన్నారో తెలియకుండా, ఎవరికి ఎంతెంత రిజర్వేషన్లు అమలు చేస్తారని వారు ప్రశ్నించారు.న్యాయంగా బిసిలకు రావాల్సిన హక్కులు ఇవ్వాల్సిందేనని అన్నారు. అవసరం అయితే రాజ్యాంగ సవరణ చేసి అయినా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు కన్నా మాస్టర్, నాయకులు పి.మహేష్, డి.రామకృష్ణ, కె.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పునరావృతం కాకుండా చూడాలి

ప్రజాశక్తి-గుంటూరు

గ్రీవెన్స్‌లో ప్రజలు అందించే అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరించి, పునరావృతం కాకుండా చూడాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారుల్ని ఆదేశించారు. సోమవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో వివిధ విభాగాలకు సంబంధించి 27 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంపై జిఎంసి పిఎంయు బందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు.తొలుత డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 25 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, సిఎంహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

నూరుశాతం ఆస్తి పన్ను విధించాలి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కమిషనర్

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అన్, అండర్ అసెస్మెంట్లు ఉండడానికి వీలులేదని, మంగళవారం నుండి వార్డ్ సచివాలయ కార్యదర్శులు నిర్దేశిత క్లస్టర్ల వారీగా ఇంటింటి సమగ్ర సర్వేని చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జిఎంసి పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శులు, నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిఎంసి పరిధిలో మంగళవారం నుండి వార్డు సచివాలయ కార్యదర్శులు ప్రతి ఇంటిని ఆస్తి పన్ను, ట్యాప్ కనెక్షన్, ప్రభుత్వ సర్వేల్లో కవర్ అయ్యారా వంటి అంశాలపై, మీడియా డిస్ప్లే బోర్డులు, అనధికార నిర్మాణాలపై సమగ్ర సర్వే చేయాలని ఆదేశించారు. సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, సర్వే నిక్కచ్చిగా జరిగేలా నోడల్ అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. సర్వే రిపోర్ట్‌లో ఏమైనా తప్పులు ఉంటే సంబంధిత సిబ్బందితోపాటు పర్యవేక్షణ అధికారులు కూడా బాధ్యులవుతారని స్పష్టం చేశారు. సర్వేని తాము కూడా ప్రత్యక్షంగా పరిశీలన చేస్తామన్నారు. సర్వే లక్ష్యం నగరంలో ఎక్కడా ఆస్తి పన్ను లేకుండా నివాస లేదా నివసేతర భవనాలు ఉండడానికి వీలు లేదని, తద్వారా జిఎంసికి ఆదాయం వస్తుందని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన పురమిత్ర, మన మిత్ర యాప్‌లను కూడా ప్రజలు డౌన్లోడ్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, బి.శ్రీనివాసరావు, సిఎంహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీబాష, నోడల్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీలపై ఆర్‌విఆర్ అండ్ జెసిలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-గుంటూరు

కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

స్మార్ట్ సిటీ ఎకోసిస్టమ్ అభివృద్ధిలో దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులు తమ కళాశాల వేదికగా తీసుకొని అధ్యాపకులకు శిక్షణ అందించటం గర్వకారణం అని, ఈ కార్యక్రమానికి అటల్, ఎఐసిటిఈ అందిస్తున్న సహకారం ప్రశంసనీయం అని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో పర్యావరణ హిత నగరాల రూపకల్పనకు అధ్యాపకులకు అవసరమైన శిక్షణను అందించే లక్ష్యంతో అటల్-ఎఐసిటిఇ ఆధ్వర్యంలో నవంబర్ 24 నుండి 29 వరకూ నిర్వహించబడున్న ఇంటిగ్రేషన్ ఆఫ్ గ్రీన్ ఎనర్జీ అండ్ ఎఐ ఇన్ యుటిలిటీ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఫర్ షేపింగ్ సస్టైనబుల్ సిటీ ఎకోసిస్టమ్' ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సోమవారం కళాశాలలో ప్రారంభించారు. సస్టైనబుల్ స్మార్ట్ సిటీల నిర్మాణానికి అవసరమైన నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దేశంలోని 16 రాష్ట్రాల నుండి 283 మంది హాజరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ కె.చంద్రశేఖర్, కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ కె.రాధారాణి తదితరులు పాల్గొన్నారు.

మద్యం కేసులో ముగ్గురి పై బైండోవర్

ప్రజాశక్తి-ఈపూరు

బొల్లాపల్లి మండలంలో అక్రమంగా మద్యం కలిగిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ డి.వెంకటేశ్వర్లు సోమ వారం తెలిపారు. సిఐ మాట్లాడుతూ రావులా పురం, రేమిడిచర్ల, మేళ్లవాగుకు చెందిన ముగ్గురిని బొల్లాపల్లి తహల్దార్ ఎ.సుధాకర్ ముందు బైండో వర్ చేశామన్నారు. అనంతరం ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా జరుగుతున్న మద్యం అమ్మకాలను పరిశీలించి నట్లు తెలిపారు. సారాయి, అక్రమ మద్యం, మాదక ద్రవ్యాలు సరఫరాపై ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు తెలిపాలన్నారు.

రైలు ఢీకొని పెయింటర్ దుర్మరణం

ప్రజాశక్తి - తెనాలి

రైలు ఢీకొని పెయింటర్ మృతి చెందిన ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు బాపట్ల జిల్లా అమతలూరు మండలం మూల్పూరుకు చెందిన దారా సుధీర్‌బాబు(42) దుగ్గి రాల మండలం దేవరపల్లి అగ్రహారంలో ఉంటూ పెయింటింగ్ పనులకు వెళుతుంటాడు. ఆదివారం రాత్రి ఇంటి నుండి బయటకు వచ్చిన సుధీర్ బాబు కొలకలూరు రైల్వేస్టేషన్ వద్ద రైలు ఢీకొట్టడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. సోమవారం ఉదయం మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు జీఆర్పీ పోలీసు లకు సమాచారమిచ్చారు. మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు. ఇన్‌చార్జ్ జీఆర్పీ ఎస్ఐ రమేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మృతి చెందిన సుధాకర్

ద్విచక్ర వాహనం అదుపు తప్పి దుర్మరణ పాలైన ఘటన ఎంటిఎంసీ పరిధిలోని కుంచన పల్లి పిడబ్ల్యుడి కాల్వకట్ట పై సోమవారం ఉదయం చోటు చేసుకుంది. వివరా ల్లోకి వెళితే విజయవాడ నగరంలోని అజిత్ సింగ్ నగర్‌కు చెందిన బాలి సుధాకర్ (33), కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం రాత్రి, వడ్డే శ్వరంలోని కేఎల్ యూనివర్సిటీ లో చదివే తన స్నేహితులతో కలిసి బర్త్‌డే పార్టీలో పాల్గొని, ఉద యం తిరిగి విజయవాడ బయలుదేరాడు. తను నడుపుతున్న ద్విచక్ర వాహనం కుంచనపల్లి గ్రామం వచ్చే సరికి అతివేగంతో అదుపు తప్పింది. తలకు హెల్మెట్ లేకపోవడంతో తలకి బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తాడేపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, మృత దేహాన్ని మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో పోస్టు మార్టం కోసం తరలించి కేసు నమోదు చేశారు.

అవార్డు అందుకుంటున్న మారుతాచార్యులు

సిద్దు మారుతా చార్యులుకు అవార్డు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

సిద్ధాంత పరంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విశేష కృషి చేసినందుకు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్థాయిలో నందిఅవార్డు, ప్రశంసా పత్రాన్ని సిద్ధాంతి బ్రహ్మశ్రీ సిద్దు మారుతాచార్యులు ఆదివారం అందుకున్నారు. ఆదివారం జరిగిన అంత ర్జాతీయ తెలుగుభాషా సాహితీ సాంస్కృతిక నంది అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో మం డల కృష్ణారావు శత జయంతి 2025- 2026 జాతీయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో అవార్డును తీసు కున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పుర స్కా రాన్ని బ్రహ్మశ్రీ పోలోజు రాజ్‌కుమార్ అందజేశారు. పంతులువెంకటేశ్వరరావు, కళాస్రవంతి కార్యదర్శి నారాయణరావు విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. కోటేశ్వరరావు కళాస్రవంతి సంస్థ అధ్యక్షులు ఎం. వెంక , ప్రధాన కార్యదర్శి టి.నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతిష్ఠాత్మకంగా రైతన్న మీకోసం కార్యక్రమం

ప్రజాశక్తి - పెదనందిపాడు

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 24 నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు వ్యవసాయ శాఖ ద్వారా రైతన్న మీ కోసం కార్యక్రమం ప్రారంభించిందని మండల వ్యవసాయ అధికారి ఐ.సుబ్రహ్మణ్యం తెలిపారు. గ్రామ వ్యవసాయక సహా యకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ ఒక టీం గా ఏర్పడి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ లబ్ది పొందిన రైతులకు కరపత్రాలను అందజేసి ఫుడ్ ప్రాసెసింగ్ తదితర విషయాల గురించి వివరిస్తారన్నారు. రైతులకు ప్రభుత్వం నుంచి అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాల ద్వారా పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి రూ.20వేలు

రైతులతో కలిసి కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఏవో సుబ్రహ్మణ్యం

జమ చేస్తున్నారన్నారు. ప్రతి రైతును కలిసి సమగ్ర సర్వే చేపడతారనీ, రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై రైతులందరూ మొగ్గు చూపాలని సూచించారు. రైతన్న మీకోసం హౌస్ హోల్డ్ సర్వేని రైతు లందరూ తప్పని సరిగా చేయించుకోవాలని ఏవో సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

సామ్యూ రెడ్డిని స్వాగతిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ బలోపేతానికి సంకల్ప అభియాన్

ప్రజాశక్తి - తెనాలి

కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసేందుకు అన్ని రాష్ట్రాల్లో 'సంకల్ప అభియాన్' కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు ఏఐసీసీ పరిశీలకులు సౌమ్యారెడ్డి చెప్పారు. కార్యక్రమం లో భాగంగా సోమవారం ఆమె తెనాలి వచ్చారు. పార్టీ నియో జకవర్గ అధ్యక్షులు డాక్టర్ చందు సాంబశివుడు నేతృత్వంలో సౌమ్యా రెడ్డికి స్వాగతం లభించింది. స్థానిక మారిస్ పేటలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ బలోపేతం కావ డానికి ప్రత్యేక కార్యాచరణ ప్రకారం పని చేస్తున్నట్లు చెప్పారు. ఏపీలో పార్టీ మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో పార్టీ అన్ని విభాగాలు చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పి.నాగ సూర్య శశిధరరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ధారా రామకష్ణ, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలు వితరణ

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు మండలంలోని పెరికపాడు గ్రామంలో మాలావతు శ్రీనివాసనాయక్ జ్ఞాపకార్థం మాలావతు అజిత్ నాయక్ పెరికపాడు అంగన్వాడీ సెంటర్‌లో పిల్లలకు అవసరమైన 20 ప్లేట్లు, 20 గ్లాసులు, 20 గిన్నెలు వితరణ చేశారని అంగన్వాడీ సూపర్‌వైజర్‌రత్నకుమారి తెలిపారు. ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్‌కు సహకారం అం దించడం సంతోషంగా ఉందన్నారు. అంగన్వాడి సెంటర్ టీచర్, అంగన్వాడీ పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలు వితరణ చేసిన అజిత్ నాయక్

కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయండి

ప్రజాశక్తి - అచ్చంపేట

గ్రామాలలో ఉపాధి కూలీలను గుర్తించి కొత్తగా జాబ్ కార్డులు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ షేక్ జానీ అన్నారు. సోమవారం అచ్చంపేటలోని పంచాయతీ కార్యా లయం వద్ద సర్పంచ్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు ప్రభుత్వ ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ, సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. పంచాయతీ కార్యదర్శి పంతులు నాయక్, ఉపాధి హామీ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - అచ్చంపేట

ప్రధానమంత్రి ఆవాస్ యోజన2.0 పథకానికి రేషన్ కార్డు కలిగి ఇంటి స్థలం ఉండి గృహాన్ని నిర్మించుకోవాలను కునే వారు దరఖాస్తు చేసుకోవాలంటూ అచ్చంపేట మండ లం హౌసింగ్ ఏఈ వినోద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తుదారులు ఆధార్‌కార్డుకు ఈకేవైసీ తప్పని సరిగా కలిగి ఉండాలని సంబంధిత ధ్రువపత్రాలు తీసుకొని తమ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

మాలెంపాటి సౌజన్య వితరణ

ప్రజాశక్తి-ముప్పాళ్ల :మండలంలోని మాదల గ్రామంలోని మహాత్మ జ్యోతి బా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలి కల పాఠశాలలో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాలెం పాటి సౌజన్య పుట్టినరోజు సందర్భంగా 5వ తరగతి విద్యా ర్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. గుంటూరుకు చెం దిన నిర్మల సహకారంతో తల్లిదండ్రులు లేని పిల్లలకు చలి కోట్లు పంపిణీ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి సునీత, ఫౌండేషన్ అధ్యక్షుడు కె.బుల్లిబాబు,సభ్యులు నిర్మల్ రాజు, రాజశేఖర్, పాఠశాల వైస్‌ప్రిన్సిపల్ మునిరత్నం, ఉపాధ్యా యులు రత్నప్రభ, రాజారెడ్డి, పిఈటి అనూష పాల్గొన్నారు.

అరాచకాలపై ప్రజల్లో చైతన్యం

ప్రజాశక్తి - రొంపిచర్ల

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై వైసిపి పంచాయతీ రాజ్ విభాగం ప్రజల్లో చైత న్యం కలిగిస్తుందని ఆ విభాగం రాష్ట్ర కార్యదర్శి పడాల చక్రారెడ్డి సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి అధికారం చేపట్టి, జగన్ ముఖ్య మంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

బాధితులకు నష్టపరిహారం

ప్రజాశక్తి - దుర్గి

కారంపూడి పల్నాటి వీరుల ఉత్సవాల చివరిరోజు కరెంట్ షాక్‌తో మృతి చెందిన ఆచారవంతుని కుటుంబానికి మాచర్ల మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ యాగంటి మల్లి కార్జునరావు సానుభూతి తెలిపారు. దైవాలు కడిగేందుకు నాగులేరులో దిగిన ఇద్దరు ఆచారవంతులు విద్యుత్ షాక్‌కు గురై చిలకలూరిపేటకు చెందిన పల్లపు జాలనరసింహం (45) మృతి చెందారనీ, మరొకరు ప్రకాశం జిల్లా పుల్లల చెరువుకు చెందిన అంకారావు తీవ్ర గాయపడ్డారన్నారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి నరసింహం కుటుంబానికి రూ.5లక్షలు, అంకారావుకు గాయాల తీవ్రతను బట్టి రూ.2 నుంచి 3లక్షలు ఇస్తారని విద్యుత్ అధికారులు తెలియ జేశారని తెలిపారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న రవిబాబు

సాగు పద్ధతులు మార్చుకోండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సమాజంలో మారుతున్న ఆహారపు అలవాట్లు అను గుణంగా రైతులు సాగు పద్ధతులు మార్చుకోవాలని సత్తెన పల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రవిబాబు రైతు లకు సూచించారు. సత్తెనపల్లి మండలంలో రైతన్న మీకోసం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ మరి చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారిం చాలని సూచించారు. డ్రిప్పు, స్ప్రింక్లర్ల సేద్యం ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచి తద్వారా పంట ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. వాతావరణ మార్పులను తట్టుకునేలా ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా అందించే మద్దతు ధరలకు తమ పంటలు అమ్ముకోవాలని కోరారు. సత్తెనపల్లి మండల వ్యవసాయాధి కారి బి.సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు పొందిన వారిని సత్కరిస్తున్న నాయకులు

వసు కోచింగ్ సెంటర్ విజేతలకు సన్మానం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక గంగానంపేట వసు కోచింగ్ సెంటర్‌లో పోటీ పరీక్షలకు శిక్షణ పొంది పోలీస్ కానిస్టేబుల్, రైల్వేలో అసిస్టెంట్ లోకో పైలట్‌గా ఉద్యోగాలు పొందిన వారికి సోమవారం అభి నందన సభ నిర్వహించారు. కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎం గంగాధర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కానిస్టేబుల్స్‌గా ఎంపికైన కట్ట అశోక్‌బాబు, అందే వెంకట బేబి, అసిస్టెంట్ లోకోపైలట్‌గా ఎంపికైన విజయ్, శ్రీకాంత్‌ను అభినందించారు. సంస్థలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాం క్షించారు. వైసిపి వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

ప్రజాశక్తి - దుర్గి

పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఐక మత్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పల్నాడు జిల్లా వైసిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పిలుపు నిచ్చారు. దుర్గి మండలం కంచరగుంట గ్రామం లో పిన్నెల్లి సోమవారం పర్యటించారు. గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శివాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మంచినీటి వాటర్ ప్లాంట్‌ను సందర్శించారు.

మాజీ సర్పంచ్‌కు పిన్నెల్లి పరామర్శ

ప్రజాశక్తి - దుర్గి

దుర్గి మండలం మంగాపురం తండా మాజీ సర్పంచి అలేటి వెంకటేశ్వర్లును, బాణావత్ బాలూనాయక్‌ను సోమ వారం మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంగాపురం తండాలోని వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. వీరిద్దరూ కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతున్నారు.

పిఆర్‌సి అమలు చేయండి

ప్రజాశక్తి - వెల్దుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేర కు వెంటనే అమలు చేయాలని కోరారు. ఇన్ సర్వీస్ ఉపా ధ్యాయులకు టెట్ అర్హత నుండి మినహాయింపు ఇవ్వా లని కోరారు. కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కామన్ సర్వీస్ రూల్స్ సమస్యని పరిష్కరించాలని కోరారు. ఇప్పటికి ఉపాధ్యాయుల పై బోధనేతర పనుల భారం తగ్గలే దని బాధవ్యక్తం చేశారు. ఈరోజు వెల్దుర్తి మండలంలో నూతన ఉపాధ్యాయులకు అపరాజిత ఆగ్రోఫామ్స్ సంస్థ ద్వారా నూతన ఉపాధ్యాయులకు లంచ్ బ్యాగులు, ఎస్‌టియు వెల్దుర్తి సంఘం ఆధ్వర్యంలో సర్వీస్ రిజిస్టర్లు అంద జేశారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ శేషుబాబు, వెల్దుర్తి అధ్యక్షులు హరినాయక్, కార్యదర్శ తాతిరాజా జిల్లా మాచర్ల రాంబాబు, మాచర్ల అనిల్, కృష్ణ, జిల్లా నాయకులు గుర వయ్య, రాజశేఖర్, ఏసురత్నం, ఎక్స్‌మాస్ జాన్, మంగ్లా నాయక్ అమలబాబు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న డాక్టర్ భరత్‌కుమార్

డాక్టర్ భరత్‌కుమార్‌కు ప్రెసిడెంట్ అప్రిసియేషన్ అవార్డు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పిడుగురాళ్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ భరత్‌కుమార్‌కు ప్రెసిడెంట్ అప్రిసియేషన్ అవార్డు అందినట్లు సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22, 23 తేదీల్లో అన్నమయ్య జిల్లా రాజంపేటలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కాన్ఫరెన్సులో 2024- 25సంవత్సరానికిగాను పిడుగురాళ్ల బ్రాంచ్ అభివృద్ధికి విశిష్ట సేవలకు ఈ అవార్డు దక్కిందని ఐఎంఏ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ దిలీప్ భానుశాలి అవార్డు అందించినట్లు పేర్కొన్నారు. కొత్త సభ్యత నమోదు పెంపునకు, పిడుగురాళ్లలో డాక్టర్స్‌డే ఘనంగా నిర్వహించినందుకు మరో రెండు పురస్కారాలు అందుకున్నారని తెలిపారు.

అనీల్‌కుమార్‌ను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్, తదితరులు

కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీకి అనీల్‌కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కష్ణా జిల్లా ఉల్లిపాలెం పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 19న జరిగిన అండర్- 17 స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ జిల్లా ఎంపికలలో తమ విద్యార్థి నక్కా అనీల్ కుమార్ ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని వాగ్దేవి కళాశాల ప్రిన్సిపల్ ఒగూరి నాగేశ్వరరావు తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన తమ విద్యార్థి వచ్చే నెల 21 నుంచి 23 వరకు కర్నూలులో జరుగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో గుంటూరు జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యంవహిస్తాడన్నారు. కళాశాల డైరెక్టర్లు కట్ల రామ కోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్ర ప్రసాద్, పాశం కష్ణారావు, పి.వి.అచ్యుతరావు, ఫిజికల్ డైరెక్టర్ రాయల ఆంజనేయులు, విద్యార్థులు అనీల్‌ను అభినందించారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం మరో అడుగు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం వ్యాప్తంగా సోమవారం ప్రారంభమైన 'రైతన్న-మీకోసం' కార్యక్రమం గ్రామాల్లో ఉత్సాహంగా సాగింది. ప్రతి గ్రామంలో రైతు భరోసా సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి సందేశం, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పంచసూత్ర ప్రణాళిక వివరాలను కలిగిన కరపత్రాలను రైతులకు అందజేశారు. ఇందులో భాగంగా రైతుల ఆండ్రాయిడ్ ఫోన్లలో ఏపీ ఏఐఎంఎస్ 2.0 యాప్‌ను పొందుపరుస్తూ ఆ యాప్ ద్వారా అందుబాటులో ఉన్న సేవలను వివరణాత్మకంగా తెలియజేశారు. పెదవడ్లపూడి గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి మంగళగిరి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, వైస్ ఛైర్మన్ యర్రగుంట్ల భాగ్యరావు, మంగళగిరి ఏడీఏ తోటకూర శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి జె. శైలజ రాణి, ఉద్యానవన అధికారి కె. దీపిక, మార్కెట్ యార్డ్ సెక్రటరీ ప్రభా రాణి, రైతు భరోసా సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాదల రమేష్ బాబు, యేళ్ల శివరామయ్య, పవన్, గుడిమెట్ల జయరాం గ్రామాల్లోని ప్రతి రైతు వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, వాటి ప్రయోజనాలు,రైతన్న-మీకోసం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు.

అర్జీలు పెండింగ్ లేకుండా చూడండి

జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 122 అర్జీలు అందాయని జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే తెలిపారు.స్పందనలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అర్జీలను ప్రజలు జిల్లా కలెక్టర్ మరియు అధికారులకు అర్జీలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆడిట్ జిల్లా అధికారులు అత్యధిక ప్రాధాన్యతతో పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు ప్రతివారం తనిఖీలు నిర్వహించాలని, ఆయా మండలాలకు వెళ్ళినప్పుడు గ్రీవెన్స్ జాబితా సిద్ధం చేయాలనే విషయం అధికారులకు చెప్పాలన్నారు. తాను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసినప్పుడు అర్జీల పరిష్కారంలో నాణ్యత సరిగా లేదని తెలుసుకుని జిల్లా అధికారులు, ఆర్డీఓలు నాణ్యతగా అర్జీలను పరిష్కరించకపోతే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడమన్నారు. అధికారులు కలెక్టరేట్ నుంచి ఏ అర్జీ వచ్చినా వ్యక్తిగతంగా పరిశీలన చేసి పరిష్కరించాలన్నారు. వివిఐపి, ప్రజాప్రతినిధులు ఇచ్చిన రిఫరెన్స్‌లను పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి మురళి, ఆర్డీఓలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు అర్జీలను స్వీకరించారు.

అర్జీలను స్వీకరిస్తున్న ఇంచార్జి కలెక్టర్

హాస్పిటల్స్ క్రికెట్ లీగ్ ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలో హాస్పిటల్స్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌ను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఐఎంఏ పల్నాడు జిల్లా అధ్యక్షులు మధర్ తెరిస్సా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ నాగోతు ప్రకాష్‌రావు ప్రారంభించారు. ఎమ్మెల్యే క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడలతో ఆరోగ్యం, ఐక్యత, క్రమశిక్షణ, స్నేహాభావం పెంపొందుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ప్రోత్స హిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక వైద్యులు, ఆసుపత్రి యాజమాన్యాల ప్రతినిధులు, పలువురు క్రీడాభిమానులు పాల్గొన్నారు. టోర్నమెంట్‌లో నరసరావుపేట పరిసర ప్రాంతాల నుంచి పలు జట్లు పోటీ పడుతున్నాయి. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నాగోతు ప్రకాష్, క్రీడాకారులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

ఉద్యాన, పట్టు పరిశ్రమలను ప్రోత్సహించండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా ఉద్యాన అధికారి ఐ. వెంకట్రావు ఆధ్వర్యంలో సోమ వారం ఉప్పలపాడు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు పాల్గొని ప్రభుత్వం తలపెట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో జరిగే సరళి, రైతుల సర్వే వివరాలను గ్రామ ఉద్యాన సహాయకుల ద్వారా యాప్‌లో పొందు పరిచే విధానాన్ని పరిశీలించారు. ఈ సర్వే ద్వారా నీటి భద్రత అనగా, రాష్ట్రంలో డ్రిప్ పరికరాలు రాయితీ ద్వారా అందజేస్తారని తెలిపారు. మార్కెట్‌లో అవసరానికి తగిన ఉద్యాన పంటలు వేయాలని తెలిపారు. అగ్రిటెక్ ద్వారా రైతులకు కావాల్సిన పరికరాలు రాయితీ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా రైతుల పంటలకు విలువ పెరిగే మార్గాలను, ప్రభుత్వం నుంచి రైతులకు ఇచ్చే మద్దతులు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ యొక్క పథకాలను ఆయన రైతులకు వివరించారు. రైతు వారీగా యాప్‌లో పొందు పరిచి ఈ సర్వేను ప్రతి గ్రామంలో వారంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలోని నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామం లోని నిర్మాణంలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, (కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు) భవనాలను పరిశీలించారు. ఈ భవనాల నిర్మాతలను, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఏపీఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆంజనేయులు, ఉద్యాన అధికారి ఎస్ కె.నబీ రసూల్, గ్రామ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు కాలనీలో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన, నేర నియంత్రణే ప్రథమ కర్తవ్యంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యమని నరసరావుపేట ఇంచార్జ్ డిఎస్పి ఎం. హనుమంతరావు తెలిపారు. పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు సోమవారం నరసరావుపేట 2 వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రబాబు నాయుడు కాలనీలో శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పిస్తూ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, పాత కేసులలోని నిందితులపై ప్రత్యేక నిఘా, ఇళ్లు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 40 ద్విచక్ర వాహనాలు, కర్రలు, కొడవళ్ళు, గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ కాలనీలో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు, పాత కేసులలోని నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాత కేసుల నిందితులతో సమావేశమై పాత పంతా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. కాలనీలో అకారణంగా గొడవలు సృష్టిస్తే సహించేది లేదని, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిని గుర్తించి కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో నరసరావుపేట 2వ పట్టణ సిఐ ప్రభాకర్ నరసరావుపేట 1వ పట్టణ సిఐ షేక్.టి. ఫిరోజ్, వినుకొండ పట్టణ సిఐ బి.ప్రభాకర్, వినుకొండ రూరల్ సర్కిల్ సిఐ బ్రహ్మయ్య, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాక్టర్ నుంచి పడి కూలి మృతి

ప్రజాశక్తి - చేబ్రోలు

కూలి నుంచి తిరిగి వస్తూ ట్రాక్టర్‌పై నుంచి కింద పడటంతో వల్లభదాసు మోహనరావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బుడంపాడు నారాకోడూరు మధ్య వున్న కారం మిల్లు వద్ద సోమ వారం జరిగిన ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మంచాలకు చెందిన వల్లభ దాసు మోహనరావు తోటి పని వారితో కలిసి రోజు లాగే కూలికి వెళ్లాడు. మంచాల నుంచి వెళ్లి బుడంపాడులో పని ముగించుకొని తిరిగి ట్రాక్టర్‌పై వస్తుం డగా ఎంటిఆర్ కారం మిల్లు వద్ద ట్రాక్టర్ పై నుండి ప్రమాదవశాస్తు కింద పడిపోయాడు. ట్రాక్టరుకు ఉన్న ఇనుప రాడ్డు బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని గుంటూరు జనరల్ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

జిల్లా అధ్యక్షుడుగా అమరావతి వాసి

ప్రజాశక్తి - అమరావతి

ఉపేంద్ర మేదర పల్నాడు జిల్లా అధ్యక్షులుగా అమరావతికి చెందిన జోరిగే శ్రీనివాసరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ అమరావతి తల్లం బ్రహ్మయ్య స్మారక భవనంలో పల్నాడు జిల్లా మేదరి సంఘం అభివృద్ధి కోసం పాటు పడతానని మేదర సంఘాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. పల్నాడు కార్యదర్శిగా తుమ్మల వెంకటే శ్వరరావు, కోశాధికారిగా నాగినేని లక్ష్మీనారాయణ, ప్రచార కార్యదర్శిగా ఎండ హనుమంతరావు ఎన్నికయ్యారు. జిల్లా నుండి మేదర సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న మేదర సంఘం నూతన నాయకులు

పశువుల కాపరికి గాయాలు

ప్రజాశక్తి - దుర్గి

మాచర్ల మండలం కంభంపాడు గ్రామ శివారుల్లో పశువుల కాపరిని కారు ఢీ కొట్టిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కె. రమణమ్మ పొలం నుండి పశువులను తోలుకొని ఇంటికి వస్తుండగా గ్రామ శివార్లో కారు ఢీ కొట్టింది. రమణమ్మకు కాలుకు, తలకు గాయాలయ్యాయి. మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది, మెరుగైన వైద్యం కోసం నర్సరావుపేటకు తరలించారు. మాచర్ల రూరల్ పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆదివాసీల ఆశాజ్యోతి వెన్నెలకంటి రాఘవయ్య

ప్రజాశక్తి-గుంటూరు

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత వెన్నెలకంటి రాఘవయ్య 44వ వర్ధంతి సందర్భంగా సోమవారం నాజ్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి షెడ్యూల్డ్ ట్రైబ్ యానాది డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా స్టైద్యా వ్యవస్థాపక అధ్యక్షులు బాపట్ల ఏసుబాబు మాట్లాడుతూ రాఘవయ్య ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి కోసం, సి.టి.యాక్ట్ రద్దు కోసం విశేషంగా పోరాడారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పసుపులేటి వరప్రసాద్, స్టైద్యా గౌరవాధ్యక్షులు వబ్బాని ఏడుకొండలు, కస్తూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

నేడు రెంటచింతలలో రైతన్నా..మీ కోసం కార్యక్రమం

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని ఆంజనేయ స్వామి మాణ్యంలో నేడు అన్నదాతలకు అండగా నిలవడమే లక్ష్యంగా సాగే "రైతన్నా మీకోసం" కార్యక్రమం నిర్వహించనున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు సీహెచ్ అబ్బిరెడ్డి చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరౌతారన్నారు. అన్నదాతలు, పార్టీ నేతలు కార్యకర్తలు రావాలని ఆయన కోరారు. ఉదయం 9 గంటలకే ఆంజనేయస్వామిగుడి వద్ద కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్ కిరణ్‌కుమార్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - దుర్గి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఐదు ఫిర్యాదులు అందినట్లు తహశీల్దార్ కిరణ్‌కుమార్ తెలిపారు. సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని తెలిపారు. తహశీల్దార్‌మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలు ఇంటి స్థలం కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. సచివాలయం లేదా తహశీల్దార్ కార్యాలయంలో నేరుగా దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ నెల 31వ తేదీలోపు రేషన్ కార్డు లేని వారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులు ఇంకా తీసుకోని వారు వెంటనే సచివాలయం లేదా రేషన్ డీలర్‌ను సంప్రదించి తీసుకోవాలని ఆయన కోరారు.

ఎడిటర్ వేమూరి బలరాం వర్చువల్‌గా కోర్టులో హాజరు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట గాంధీ స్మారక సమితి అధ్యక్షులు ఈదర గోపీచంద్ నరసరావుపేట 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో స్వాతి వీక్లీ అశ్లీలతపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాఖలైన క్రిమినల్ కేసులో సోమవారం ప్రధాన నిందితుడు స్వాతి వీక్లీ ఎడిటర్ వేమూరి బలరాం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆవుల సలోమి ఎదుట వర్చువల్‌గా కోర్టులో హాజరయ్యారు. న్యాయమూర్తి వారిని విచారిస్తూ మీరు మీ పత్రికలో మహిళలను అశ్లీలతగా అసభ్యతగా చూపిన నేరానికి పాల్పడినారా అని ప్రశ్నించగా లేదని బలరాం బదులిచ్చారు. ఈ మేరకు వారి జవాబును రికార్డులలో నమోదు చేస్తూ తదుపరి ఈ కేసులో డి ఫ్యాక్ట్ కంప్లైనెంట్, మొదటి ప్రధాన సాక్షి ఈదర గోపీచంద్ సాక్ష్యాన్ని నమోదు చేసేందుకు గాను డిసెంబర్ 3వతేదీకి వాయిదా వేశారు. 2021 నుండి పెండింగ్ లో ఉన్న ఈ కేసు విచారణ ప్రారంభం కావడంతో గోపీచంద్ హర్షం వ్యక్తం చేశారు.